THE ANDHRA PATRIKA-MADRAS.

కృష్ణానదిపై ప్రాజెక్టులు
విశ్వనాథంగారి అభిప్రాయం
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

318368

దక్షిణాఫ్రికా సత్యాగ్రహనిధికి
బ్రిటిష్ ప్రముఖుల విజ్ఞప్తి
—2 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 207 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 30-10-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

ఆహారధాన్యాలదిగుమతి వర్తకులకప్పచెప్పేసూచన

వర్తకప్రతినిధులతో ఆహారమంత్రి సంప్రతింపులు

బొంబాయి, అక్టోబరు 28: విదేశాలనుండి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోడంలో ప్రయివేటు వర్తకుల సహాయింపొందే సూచన అహారశాఖమంత్రి రఫీఅహ్మద్ కిద్వాయిగారి ఆలోచనలో వున్నదని యు. పి. ఐ. వారికి తెలుస్తున్నది దేశంలోనికి ప్రశస్తమైన ఆహారధాన్యాలను దిగుమతిచేసుకొన వీలవడానికి చేసిన ఈ సూచనగూర్చి ఆహారశాఖమంత్రి నేడు బొంబాయి వణిక్ శిఖామణులతో చర్చలు జరిపారు.

ఆహార ధాన్యాల దిగుమతిని ప్రయివేటు వర్తకులకు అప్పజెప్పడం లాభదాయకంగా ఉంటుందా? అనే విషయంపై చర్చలు కేంద్రీకృతమైనవని అంటున్నారు సంభాషణలు యింకా పూర్తి కాలేదు. కిద్వాయీగారు ఢిల్లీలో ఈ సంభాషణలను సాగిస్తారు.

త్వరలో బొంబాయిలో కంట్రోలు రద్దు

బొంబాయి, అక్టోబరు 28: భారత ప్రభుత్వంవారు తమ నూతన ఆహార విధానాన్ని ప్రకటించగానే బొంబాయి రాష్ట్రంలో ఆహార ధాన్యాల కంట్రోలు రద్దవుతుందని నేడు తెలిసింది. బొంబాయి సివిల్ సప్లయిల శాఖమంత్రి నేడు కిద్వాయీగారిని కలుసుకొని మాట్లాడారు. పారిశ్రామిక నగరాలయిన బొంబాయి, పూనా, షోలాపూరు, అహమ్మదాబాదులకు భారతప్రభుత్వం ఆహారం సరఫరా చేస్తుందని కిద్వాయీగారు వాగ్దానంచేసినట్లు తెలుస్తుంది బహుశః రత్నగిరి జిల్లాకు గూడా కేంద్రం ఆహారం సరఫరా చేస్తుంది అక్కడ రేషనింగును రద్దు చేయరు. ఆహార కంట్రోలును ఎత్తివేయడంతో బొంబాయి రాష్ట్రమునందలి రేషను షాపులన్నిటి చవకదుకాణాలుగా మారుతవి.

వర్తకుల హర్షం

బొంబాయి, అక్టోబరు 28: ఆహారధాన్యాల కంట్రోలు తొలగించడానికి యూనియను ఆహారశాఖమంత్రి కిద్వాయీ వాస్తవిక దృష్టితో కార్యసాధన తత్పరత్వంతో చేసిన సూచన భారత వాణిజ్యమండలి కార్యవర్గానికి హర్ష కారణమైంది. కిద్వాయీ సూచనను వాణిజ్యమండలివారు ఆమోదిస్తున్నారు. కంట్రోలు తొలగించడానికి యిది అన్నివిధాలా తగిన సమయమని సంఘంవారు తీర్మానంలో చెప్పుతున్నారు. కంట్రోలు తొలగించిన తరువాత మామూలు వ్యాపార మార్గాల ద్వారా ఆహారధాన్యాల సేకరణ పంపకాలు జరుగుతవని, కంట్రోలు ప్రవేశపెట్టిన తరువాత యేర్పడిన ప్రభుత్వ సంస్థలు రద్దవుతవని సంఘంవారు విశ్వసిస్తున్నారు.

మదరాసు, అక్టోబరు 29: లైసెన్సు లేకుండా నగర హద్దులలో సభలు పూరేగింపులు ప్రదర్శనములను నిషేధిస్తూ 1950 ఏప్రియల్ 29 న పోలీసు కమిషనర్ జారీచేసిన వుత్తర్వును 1952 డిసెంబరు 31 వరకు పొడిగించబడింది.

కాదనరాదు

కేవలం ఒకేపద్ధతి కోసమని రాష్ట్రాలు అప్పుకంపన్నుద్వారా వచ్చేరాబడిని పోగొట్టుకోనరాదని కేంద్ర ఆర్థికమంత్రి ఒప్పుకున్నాడని రాజాజీ అన్నారు —నేషనల్ హెరాల్డు సౌజన్యంతో

కేంద్రంతో 'బి' రాష్ట్రాల ఆర్థిక విలీనీకరణం

పునర్విచారణ అవసరమా? అనవసరమా? అని ఢిల్లీ తర్జుమాలు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 28 కేంద్రంతో పార్టు 'బి' రాష్ట్రాల ఆర్థిక విలీనీకరణగూర్చి పునరాలోచన అవసరమా? కాదా అన్నది ఇప్పుడు ఒకసమస్యగ పరిణమిస్తున్నది.

సౌరాష్ట్ర, మధ్యభారత్, రాజస్థాన్ పెప్సూలతాలూకు ఒడంబడికల్లో వున్న ఈ విషయం ఇట్టి చర్చకు దారితీస్తున్నది. "పార్టు ఏ రాష్ట్రాలకన్నా ఈ రాష్ట్రాం వెనకబడి వుంది కాబట్టి అంతరంగికంగా ఆర్థికసమీకరణకు అభివృద్ధికి, సహాయం అవసరమౌతున్నది. ఈ సమస్యను గూర్చి ఇండియా ప్రభుత్వం పరిశీలన జరిపించి, ఆర్థికము, సాంకేతికము అయిన సహాయాన్ని సమకూరుస్తుంది. కేంద్రంతో ఆర్థికంగా ఈ రాష్ట్రాన్ని విలీనంచేసి, గ్రాంటులు మొదలైన సహాయాలు చేయడంలో పార్టు 'ఏ' రాష్ట్రాలలాగా దీనిని చూచినంత మాత్రంచేత సరిపోదు. ఈఅన్ని ఒప్పందాల్లోను వుంది.

ఇప్పుడు సౌరాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఆ ఒప్పందం ప్రకారం ఇచ్చి మాటను చెలించుకొని, పరిశీలన జరిపించవలసిందని కోరుతున్నది. హైదరాబాదు ప్రభుత్వం అసలు ఒప్పందాన్ని తుంగుతుపాకీగా కొట్టివేస్తున్నది. మిలటరీ ప్రభుత్వం వున్నప్పుడు బలవంతంగా ఈ ఒప్పందాన్ని మామీద రుద్దారు. అందువల్ల ఈ విలీనీకరణం చెల్లదు అన్నట్లు హైదరాబాదు వాదిస్తున్నది.

అయితే వ్యాయశాస్త్రం తెలిసిన వారెవ్వరూ ఈ రెండు రకాల వాదాలకు విలువను ఇవ్వడంలేదు. రాజ్యాంగంలో ఈ ఒప్పందాలు రాసంవత్సరాలపాటు అమలు జరగిన అనంతరమే ఎట్టి పరిశీలనఅయిన జరగాలనివుంది గాబట్టి, అందుకు భిన్నంగా ఏమీ జరిగేందుకు వీలులేదని, అందాకా ఆంతా మెదలకుండా వూరుకోవలసిందేనని అంటున్నారు. అదీకాక ఇప్పుడు ఒక్క హైదరాబాదు, ఒకసౌరాష్ట్రం వీటికోసం అని ఈ సమస్యను గడువులోపల విచారించడానికి పూనుకుంటే, తక్కిన 'బి' పార్టు రాష్ట్రాలన్నీగూడా అట్లాకోరితే వాటి కోర్కెను తిరస్కరించడం అనుచితంగాగూడా వుంటుంది. ఇందులోవున్న ఇంకో చిక్కేమిటంటే, ఈ వాగ్దానాలను చెల్లించడానికి ధనంకావాలి.

ఇప్పుడే అది కావాలంటే పార్టు 'ఏ' రాష్ట్రాల తాలూకు మొత్తాల్లోంచి ఇవ్వాలి. అదిగూడా అంత ఉచితమైన మార్గంకాదు. పైగా మొన్న ఆర్థిక మంత్రుల సభలో 'ఏ' పార్టు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల వైఖరిని చూచిన వారికెవ్వరికి గూడా ఇది సాధ్యంగా గూడా కన్పించడం లేదు.

'బి' పార్టు రాష్ట్రాల ఆర్థిక స్థితులను పరిశీలించేందుకు పరిశీలన సంఘాలను నియమించను అని కేంద్రం అనడంలేదు నియమిస్తాను, కాని తర్వాత నియమిస్తాను అంటున్నది. ఇట్లా అనడానికి వీలుగా, ఆ ఒప్పందాల్లో, వీటిని ఫలానాకాలంలోగా నియమించాలని లేకపోవడం కొంత వూతగావుంది.

తనవర్గం రద్దుకు బెవాన్ అంగీకారం

లండన్, అక్టోబరు 28: లేబర్ పార్టీలో ఉన్న అనధికార వర్గాలన్నీ రద్దు కావాలని వార్టీ అధిష్ఠానవర్గం ఇచ్చిన ఆదేశాన్ని అనుసరించటానికి బెవాన్ నాయకత్వాన నడుస్తున్న వామపక్ష వర్గం నేడు నిశ్చయించినట్లు తెలుస్తున్నది. బెవాన్ వర్గం నేడొక సమావేశంలో 50 నిమిషాలు చర్చించి ఈ నిర్ణయానికి వచ్చారు. ఈ నిర్ణయం వివరాలన్నీ తమ వర్గపు పత్రిక అయిన ట్రిబ్యూన్‌లో, ఈ వారపు సంచికలో వెలువడతవని వారు సూచించారు.

లేబర్ పార్టీ నాయకుడు తన పలుకుబడినంతా పణంగా పెట్టి ఈ ఆదేశాన్ని ఇప్పించారు

ఒక వర్గంగా తాము రద్దయినప్పటికీ, వ్యక్తిగతంగా తమ అభిప్రాయాలను ప్రచారంచేసుకునే హక్కును మాత్రం తాము ఉపయోగించుకునేదేనని వారు సూచిస్తున్నారు బ్రిటన్‌తన శక్తినిమించి ఆయుధోత్పత్తి సాగిస్తున్నదనీ, విదేశ విధానంలో మరీ అతిగా అమెరికా విధానానికి కట్టుబడి ఉన్నదనీ అనేవే బెవాన్‌వర్గపు అభిప్రాయాలు.

పౌర్జన్యవాదులకు మాకూ సంబంధంలేదు

స్వయంపరిపాలనతమలక్ష్యమని కెన్యా ఆఫ్రికన్ నాయకుల ప్రకటన

నైరోబీ, అక్టోబరు 28: మావ్‌మావ్‌కు తమకు ఎట్టి సంబంధమూ లేదని ఒక లక్ష పైచిలుకు సభ్యత్వబలం కల్గిన కెన్యా ఆఫ్రికన్ యూనియన్ నాయకులు నేడు ఇచ్చట ఒక ప్రకటనచేస్తూ, అందులో తమ పార్టీ లక్ష్యం స్వయంపరిపాలనం అని గూడా స్పష్టం చేశారు.

అంతేకాక తమ పార్టీలో మావ్‌మావ్ తాలూకు వారు ఎవరన్నా వుంటే వారిని బహిష్కరించి బయటకు గెంటగలమనిగూడా వీరు స్పష్టం చేశారు.

కెన్యాలో ఆఫ్రికన్‌లంతా జోమో కెన్యాతా నాయకత్వాన్ని అంగీకరిస్తున్నారు. ఈ యూనియన్ ఆయన్ను మనఃపూర్వకంగా బలపరుస్తున్నది అని గూడా ఈ నాయకులు ఈప్రకటనలో విశదం చేశారు.

ప్రస్తుతం జోమోకు మావ్‌మావ్‌తో సంబంధం వున్నట్లు కల్పనజేసి అతడ్ని అరెస్టుచేసిన కారణంగా ఏర్పడిన ఖాళీలో తాత్కాలికంగా ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షుడుగా ఆరోరీని, కార్యదర్శిగా ముదుంబీని ఎన్నుకొన్నారు. ఈ ఇద్దరు కలిసి ఒక ప్రకటన చేస్తూ, జోమో కెన్యాతాయందు తమకు వున్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఆయన మీద ప్రభుత్వం ఎట్టి నేరాన్ని ఋజువు చేయలేకపోయిందని వివరించారు.

కెన్యా కౌన్సిల్‌లో ఆఫ్రికన్ సభ్యుడు ఒడీడీ ప్రభుత్వం ఇచ్చిన అత్యావసర స్థితిని ప్రకటించవలసినంతటి ప్రమాదం ఏమీ సంభవించలేదని, అందువల్ల ఈ ప్రకటించడం ఉచితంగాని, క్షేమంగాని కాదని అన్నారు. కెన్యా సమస్యను పరిష్కరించడానికి తోడుపడే అనేకమంది నాయకులను ఈ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని గూడా ఆయన ఖండించారు.

(2-వ పేజీ చూడుడు)

కొరియాయుద్ధాన్ని త్వరలో ముగింపుకు తెస్తానని ఐసెన్‌హోవర్ హామీ

స్టీవెన్సన్ విమర్శ

పిట్స్‌బర్గ్, అక్టోబరు 28: అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న జనరల్ ఐసెన్‌హోవర్ ఈవేళ యిక్కడ ఉపన్యసిస్తూ, ప్రజలు తనను అధ్యక్షుడుగా ఎన్నుకొనేటట్లే తాను కొరియా జిల్లా స్థితిగతులన్నీ స్వయంగా పరిశీలించి అక్కడ యుద్ధాన్ని గౌరవప్రదంగా శీఘ్రగతిని సమాప్తికి తెచ్చే ఉపాయం మాస్తానని హామీ [illegible] వచ్చారు. ఈకొరియా సమస్య పరి[illegible] అవడం కాక పోవటం మాపో[illegible] ఆధారపడి వుం[illegible] స్టీవెన్సన్ అన్నవ[illegible] గావిమర్శించారు.

"ఇట్టి భావా[illegible] లోక జ్ఞాన రాహిత్య[illegible] విస్తుంది. రష్యన్ దురాక్రమణ[illegible] గాని ప్రతిఘటించ[illegible] దని బహిరంగంగా [illegible] ఒప్పేసుకున్నట్లయి[illegible] మన మిత్రుల్ని అమెరికన్ [illegible] సమావేశానికో తమ [illegible] తొలగనుకోవడం భ్రమ[illegible] ధాన్ని త్వరలో ముగి[illegible] టూవిసెన్ హోవర్ [illegible] రాన్ని డెమాక్రాటిక్ [illegible] స్టీవెన్సన్ ఖండించారు [illegible] యింతవరకు యుద్ధ విర[illegible] ఒడంబడిక కుదరకపోవడానికి కొంతవరకు ఐసెన్‌హోవరో ఉపన్యాసాలుకూడా కారణం అయివుండవచ్చునని, యుద్ధాన్ని ముగించాలని ఐసెన్ హోవర్ పదే తహతహ లొందరమాసి ప్రతిపక్షులు దానిని దౌర్బల్య చిహ్నంగావ్యాఖ్యానించుకొంటున్నారనీ, అయినా అన్నారు.

మాంగ్ పెంగ్ చైనా సైన్యాలు

తరిమివేయబడినట్లు బర్మా ప్రకటన

రంగూన్ అక్టోబరు 28: మాంగ్ పెంగ్ పట్టణంనుంచి చైనా జాతీయ సేవలను బయటికి గెంటడం పూర్తి అయినట్లు బర్మా సైనిక ప్రకటన ఒకటి వెలువడింది.

ఇండియాలో ఫ్రెంచి స్థావరాల్లో ఓటమి

అమెరికాపై వ్యాపార రీత్యా ప్రతిక్రియలు

జెనీవా, అక్టోబరు 28: అమెరికా దిగుమతులపై విధించిన నిర్బంధాలకు ప్రతిక్రియగా అమెరికన్ వెన్న పాలు మీగడ యిత్యాది పదార్థాల దిగుమతులమీద తాముకూడా నిర్బంధాలకు ఉపక్రమిస్తామని న్యూజీలాండ్ నెదర్లాండ్స్ ప్రతినిధులు ఈవేళ ఇక్కడ హెచ్చరిక చేశారు.

వాణిజ్య వ్యాపార సుంకాల ఒడంబడిక విషయమై యిక్కడ జరుగుతున్న 7వ అంతర్జాతీయ సమావేశంలో వీరి విభాగం హెచ్చరిక చేశారు. అదేకాక, నెదర్లాండ్స్, ప్రతినిధి బ్లాంకన్‌స్టైన్ 1953 లో అమెరికా నుంచి గోధుమపిండి దిగుమతులను 57 వేల టన్నులకు పరిమితం చేయడానికి అనుజ్ఞ ఇవ్వవలసిందిగా కోరాడు.

న్యూజీలాండ్, హాలెండ్ లక్షాక, ఆస్ట్రేలియా కెనడాలు కూడా అమెరికన్ వస్తువుల దిగుమతులపై నిర్బంధాలు విధిస్తామని బెదిరించాయి. అమెరికా ప్రతినిధి పర్నన్ విమర్శకులకు సమాధానం యిస్తూ, తన ప్రభుత్వం క్రమ క్రమంగా దిగుమతులపై విధించిన నిర్బంధాలన్నిటినీ ఎత్తివేయగలదని హామీ యిచ్చారు.

పాక్-భారత వాణిజ్యం

కరాచీ, అక్టోబరు 28: గతజూలైతో అంతిమైన 5 మాసాల్లో పాకిస్తాను భారత దేశంనుంచి దిగుమతి చేసుకొన్న సరుకుల విలువకంటె ఎగుమతి చేసిన సరుకుల విలువ దాదాపు 23 కోట్ల 10 లక్షల రూపాయలు ఎక్కువ.

కల్గుతుందని నెహ్రూకు భయంట

లామాండే అనే ఫ్రెంచికన్సర్వేటివ్ పత్రికవ్రాతలు

లండన్, అక్టోబరు 28: ఫ్రెంచి ఇండియా స్థావరాలలో రిఫరెండం వద్దని నెహ్రూ అనేటట్లయితే, ఆయనకు ఈ ప్రాంతం ప్రజలు ఇండియాలో చేరదేమో నన్నభయం పట్టుకు బాధిస్తున్నట్లు చెప్పక తప్పదంటూ లామాండే అనే ఒక ఫ్రెంచి కన్సర్వేటివ్ పత్రిక ఒక సంపాదకీయాన్ని వ్రాసింది.

ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం ఫ్రాన్సును ఈ స్థావరాల విషయమై తీవ్రంగా విమర్శించడంగూడా తప్పుడుగా ఈ పత్రిక వ్యాఖ్యానించింది. ఇక ఇదంతా చూస్తే 1948 జూన్ ఒప్పందాన్ని ఇండియా తన మటుకు తాను రద్దుచేసి వూరుకో వచ్చునని గూడా ఈ పత్రిక జోస్యం చెబుతున్నది. అదీకాక ఫ్రాన్సును అల్లరి చేయడానికి ఇండియా కు ఇప్పుడు తగినంత అదనుగా గూడా వుంది. సమితిలో ఫ్రాన్సు ఇప్పుడు నానా విమర్శకు గురియై వుండటమే ఈ అదను. ఈ సందర్భాన్ని ఆసరాగా తీసుకొని ఇండియాలో పత్రికలన్నీ గూడా ఫ్రాన్సుమీద నిప్పులు చెరుగుతాయి. ఈ పత్రికలు దేశ సమస్యలకన్నా, ఇతర దేశాల సమస్యలు, అందులో ముఖ్యంగా ట్యునీషియా సమస్య, దక్షిణ ఆఫ్రికా నీగ్రోల సమస్య ఇవి విరుచుకుపడుతూ వుంటాయి. అయితే ఫ్రెంచి పార్లమెంటు మాత్రం ఇండియాలో ఫ్రెంచి స్థావరాల్లో రిఫరెండంల నిర్ణయం ఎది అయితే, దానికే తల ఒగ్గుతుంది అని ఈ పత్రిక వ్రాసింది.

రాజకీయ కమిటీ

ద. ఆ. భా. సమస్య వాయిదా

యునైటెడ్ నేషన్, అక్టోబర్ 28: సమితి రాజకీయ సంఘంలో దక్షిణ ఆఫ్రికా భారతీయుల సమస్యమీద చర్చ, పాలస్తీనా చర్చ ఇంకా జరగాలని కొంతమంది కోరడం మూలంగా మరికొంత కాలం వాయిదా పడింది.

ఇక ఈ దక్షిణ ఆఫ్రికా భారతీయులను గూర్చిన చర్చ వచ్చేగురువారంనాడో, శుక్రవారంనాడో జరుగుతుందనుకుంటున్నారు.

ట్యునీషియా మొరాకోసమస్యలు

ముసాయిదా తీర్మానాన్ని గూర్చి ఆరబ్ ఏషియన్ వర్గం చర్చలు

యునైటెడ్ నేషన్స్ అక్టోబరు 28: ట్యునీషియా మొరాకో సమస్యలను గూర్చి సమితిరాజకీయ సంఘంలో తాము ప్రతిపాదించదలచుకొన్న తీర్మానం ముసాయిదాను గూర్చి ఆరబ్ ఏషియన్ వర్గం ప్రతినిధులు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. సమితి ఈసమావేశంలో ఈ సమస్యలను గూర్చి చర్చలు జరగాలని ఈ వర్గం పనిచేసి, జయాన్ని పొందివుంది.

మొరాకో ట్యునీషియా సమస్యలను గూర్చి ఈవర్గంలో చీలికలు వచ్చినట్లు కొన్ని ప్రమాదాలు బయలుదేరాయి. వాటిని ఈవర్గం తాలూకు ప్రతినిధులు గట్టిగా ఖండించి, అట్టి చీలికలు ఏమీ లేవని స్పష్టంచేస్తున్నారు.

మూడవ క్లాస్ రిటర్న్ టిక్కెట్లు

అహమదాబాద్, అక్టోబరు 29:— అహమదాబాద్, రాజ్‌కోట, రట్లం, ఇందూర్ మొదలైన పెద్దస్టేషన్‌ల నుంచి మూడవతరగతి రిటర్న్ టిక్కెట్లు ఏర్పాటు చేయబడతవని రైల్వేమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రిగారు రైల్వే ప్రయాణీకుల సంఘానికి హామీయిచ్చినట్లు సంఘ కార్యదర్శి పూనంచంద్ కోబావాలా నేడు ప్రకటించారు.

అమెరికానుండి మరో మొత్తం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: 1952 జులై 1వ ప్రారంభమయే ఆర్థిక సంవత్సరానికి భారత దేశానికి అమెరికాచేసే ఆర్థిక సహాయంలో మరొక మొత్తాన్ని భారత రాయబారి చెస్టర్ బౌల్స్ సాధించ కలిగారని తెలుస్తున్నది. ఈ తడవ ఇచ్చే మొత్తం నాలుగున్నరకోట్ల డాలర్లు ($22\frac{1}{2}$ కోట్ల రూపాయలు) అని తెలుస్తున్నది.

లోగడ ఇండియా అమెరికా నుంచి 5 కోట్ల డాలర్లను సంపాదించినప్పుడు చేసుకున్న ఒప్పందంలో చెప్పిన ప్రకారం కాలాన్ని దీనిని కూడా ఉపయోగిస్తారు. ఈ విషయమై త్వరలో ఒక ఒప్పందం చేసుకోబడుతుంది.

అబలసుధ స్త్రీల సమస్తవ్యాధులకు వజ్రాయుధం

ల కుసుమవ్యాధులకు చాల ప్రశస్తమైనది. అకాల బహిష్టు ఋతుర క్తము సరిగా జారీకాక పోవుట, లేక మిక్కుటముగా స్రవించుట, ఋతుశూల, యోని, ఒడలునొప్పులు, నడుమునొప్పులు, తలనొప్పులు, గుండెదడ, కాళ్లులాగుట, పూసలో నొప్పి, మన స్తిమితము లేకుండుట, నిద్రపట్టకుండుట, జ్వరము నట్లుండుట, పైత్యవికారములు, శరీరము కృశించుట, అరుచి, బలహీనత, ద్దకము, హిస్టీరియా మొదలగు సమస్తవ్యాధులకు ప్రశస్తమైనది. వంధ్యా తప్పక సంతానవతులగుదురు. వీసా 1-కి రు. 3/-. పోస్టేజి 0-14-0.

మన్ మెడిసన్ హౌస్ (24), లక్ష్మీటాకీస్ రోడ్డు. విజయవాడ—2

Release through
THE VAUHINI PICTURES LTD.,
MADRAS... VIJAYAWADA... BANGALORE

గంటల పంచాంగం

నందన సం॥ కార్తిక శు॥ద్వాదశి
1952 సం॥ అక్టోబరు 30 గురువారం
శు॥ ద్వాదశి ప 11-21 ఉ భా రా 2-34
వర్జ్యం ప 1-10 ల 2-39 కు.
శు॥ త్రయోదశి అక్టోబరు 31 శుక్రవారం
శు॥ త్రయోదశి ప 8-55 రె రా 12-57
వర్జ్యం ప 1-46 ల 3-16 కు.

ఆంధ్రపత్రిక

ఓరుచేయని యొనరించిన సరవం
యప్రియము తన మనంబున కగు దా
వొరులకు నవిపేయకునికి నవాయణము
పరమధర్మవధములు కెల్లన్.(మహాభారతము)

నందన సం॥ కార్తిక శు॥ ద్వాదశి
గురువారం

బెవాన్ అంగీకారం

బ్రిటిషు పార్లమెంటు కార్మికపక్షంచేతి, తన వర్గాన్ని రద్దు చేయవలసిందని శ్రీ అనరిన్ బెవానుకు, హెచ్చరికను పంపించటంలో, నాయకుడుఅట్లీ అసాధారణ ధైర్యాన్ని చూపెట్టాడు. ఈ చర్య కుపక్రమించటంలో తన రాజకీయ ప్రతిష్ఠనంతా ఒడ్డాడని చెప్పవచ్చు. ఆ తీర్మానం నెగ్గడం ఆయనకువ్యక్తిగతమైన విజయం అని కూడా చెప్పవచ్చు.

అట్లీ ఈ హెచ్చరికను బెవానుకు ఇప్పించడానికి కార్మిక పక్షం అవలంబించవలసిన విధానంపై అభిప్రాయభేదం వల్ల కాదు. ఆ పక్ష సభ్యుల దృక్పథాలలో భేదం వల్ల కాదు. వ్యక్తిగతమైన విభేదాలవల్లనూ కాదు. ఇలాంటివి. అన్నిపక్షాలలోనూ, అన్ని కాలాలలోనూ ఉంటాయి. కాని ఇపుడు వీరిలో వచ్చిన విభేదాల ప్రచారపద్ధతి తీవ్రరూపం దాల్చి అట్లీ చర్యకు కారణ భూతమైంది. అది కార్మికపక్ష మనుగడకే ప్రమాదాన్ని తెస్తుందేమోనని భయపడ్డారు. అట్లీ షరతులుకూడా ఏమీ పెట్టలేదు.

బెవానే తనకు తానై తన వర్గాన్ని రద్దుచేసికొనేటట్లును హెచ్చరిక తీర్మానం అనేది లేకుండా ఉండేటట్లు రాజీ పద్ధతిని కొందరు సూచించారు. దానికి బెవానే అంగీకరించలేదు. తీర్మానం పెట్టక తప్పింది కాదు.

ఒక బెవాన్ వర్గాన్నేగాక అధికార రీత్యా గుర్తింపబడని మిగతా వాటినికూడా రద్దు చేయమని తీర్మానించారు. తమ పక్షంలో ప్రత్యేక వర్గాలుంటే గతంలో ఎంతయా తన అనుభవించవలసివచ్చిందో అట్లీ వివరించారు. భేదాభిప్రాయం ఉన్నవారు కార్మికపక్ష సమావేశాలలోనే తమ అభిప్రాయాలను తెలుపటంతో సంతృప్తి చెందక పార్లమెంటులోనూ, పత్రికలలోనూ బహిరంగ సభలలోనూ స్వపక్ష నాయకులను ఎడతెగకుండా విమర్శిస్తూ ఉంటే సహించలేకపోయారు. భిన్న విధానం అవలంబించాలనటం లేదు. ఒక పక్షంలో మరొక పక్షం ఉండకూడదు. అలా ఉంటే అసలు దాన్ని బలహీనం చేయటమే అవుతుంది. ఒక నిర్ణయం జరిగే వరకు వేరువేరు విధానాలని అవలంబించాలని ప్రచారం చేయవచ్చు. కాని నిర్ణయం జరిగిన తరువాత దానికి కట్టుబడియుండాలి. ఈ నియమాన్ని ఉల్లంఘించారనే బెవాన్ వర్గానికి అట్లీ హెచ్చరిక చేసింది. అంతేకాకుండా బెవాన్ తాను మంత్రివర్గంలో నుండి రాజీనామా నిచ్చిన సమస్యలను గురించే కాకుండా మంత్రివర్గంలో ఉండి అపుడు బాధ్యత వహించిన విధానాలనికూడా ఇపుడు విమర్శిస్తున్నారు. సమష్టి బాధ్యత అనేది మంత్రివర్గంలో కాకుండా స్వపక్ష వ్యవహారాలలో కూడా అమలుచేయవలసి ఉంటుంది.

ఈ హెచ్చరిక ను చేయటంలో అట్లీ ఎంత ధైర్యాన్ని ప్రదర్శించాడో, దానిని శిరసావహించాలనడంలో బెవాన్ కూడా అంత ఔదార్యాన్ని చూపెట్టారని చెప్పవచ్చు. అతను ఎదురు తిరిగియుండవచ్చు. అలా చేస్తే తనవర్గానికి, అసలుపక్షానికి మంచిదికాదని నమ్మియుండవచ్చు. వ్యక్తిగతంగా తమ అభిప్రాయాలను ప్రచారంచేసికొనే హక్కును వదలుకోమన్నారు. అదెంతవరకు సాధ్యమో తెలియదు. బెవాన్ మాత్రం అసాధారణమైన శిక్షణాదృష్టిని ప్రదర్శించారు

బ్రిటిష్ కార్మికపక్షంలోని ఈ సంఘటనవలన భిన్నవర్గాలతో, కూడిన రాజకీయపక్షాలు పనిచేయలేవని తేలుతున్నది. భారతదేశంలో మాత్రం విరుద్ధ భావాలు కలిగిన రాజకీయ పక్షాలు కలిసి పనిచేయడానికి అసహజమైన ఒప్పందాలు చేసికోడం జరుగుతోంది.

తనకు బహుమతులు పంపవద్దని మిత్రులకు పండిట్ నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 28: తనపుట్టిన రోజు పండుగనాడు గాని మరే యితర సందర్భాన్ని పురస్కరించుకొనిగాని తనకు బహుమతులూ అవీ పంపవద్దని ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఈ వేళ తమ హితైషులకు విజ్ఞప్తి చేశారు.

పండిట్ నెహ్రూ ఈ విషయాన్ని గురించి నేడీ విధంగా ఒక ప్రకటన జారీచేశారు:— కేవలం వ్యక్తిగతమైన ఒక విషయాన్ని గురించి బహిరంగంగా వ్రాయవలసి వచ్చినందుకు ఎంతో సంకోచపడుతూనే యీ వాలుగు ముక్కలూ వ్రాస్తున్నాను. ఎందరో శ్రేయోభిలాషులు పరిచితులూ అపరిచితులూ కూడా నా పుట్టినరోజు పండుగనాడు నాకు బహుమానాలూ కానుకలు పంపడం పరిపాటి అయింది. నా పలవనవారుచూపే ఆదరానురాగాలు అమూల్యమైనవిగా నేను పరిగణిస్తున్నప్పటికీ, ఆయా బహుమతులను స్వీకరించడానికి నా మనస్సు ఒప్పటం లేదు. కాబట్టి ఇట్టి మిత్రులందర్నీ నాకు ఏ సందర్భాన్ని పురస్కరించుకొనిగాని బహుమతులను పంపవద్దనీ, అంతగా పంపాలనివుంటే, అట్టి బహుమతులను పసిపిల్లలకు పంచిపెట్టవలసిందనీ, విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏశికువిద్యాలయానికో లేదా ఏశిశు సంరక్షణ నిధికో యీ బహుమతులు పంపవచ్చును. నాకు ఈ విజ్ఞప్తిని మిత్రులు లోపరాజనక, పైన నేను సూచించిన ప్రకారం చేసిట్టయితే, నేను చాలా సంతోషిస్తాను.

జాతీయాభివృద్ధి సంఘ సభ

నవంబరు 8 లేదీకి వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబరు 27: జాతీయాభివృద్ధి సంఘ (నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిలు) సభ మొదటి సమావేశం నవంబరు 8, 9 లేదీలలో జరుగుతుంది. నవంబరు 8, 4 లేదీలలో యిది సమావేశం కావలసివుండెను. కాని సభ్యుల సౌకర్యానికి గాను నవంబరు 8 లేదీ వాయిదా వేశారు ఈ సంఘానికి ప్రధాని అధ్యక్షుడు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్లానింగ్ కమిటీ సభ్యులు సంఘంలో సభ్యత్వం వహిస్తున్నారు. పంచవర్షప్రణాళికను అమలుచేసే కార్యక్రమాలను సమన్వయం చేయడానికి, నడపడానికి ఈ సంఘం ఏర్పడింది. పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను పరిశీలించడానికి ఈ సమావేశం జరుగుతున్నది.

జీవన వ్యయ సూచీసంఖ్య

మదరాసు, అక్టోబరు 28: 1952 అక్టోబరు 4 వ తేదితో అంతమైన వారంలో, మద్రాసు నగర కార్మిక వర్గాల జీవన వ్యయసూచీసంఖ్య 326. అంటే ఒకపాయింటు తగ్గింది. కూరగాయలు, చేపలు, నువ్వులనూనె, వంట నెయ్యి వీటిధరల తగ్గుదలే ఇందుకు కారణాలు. 930 జూన్‌తో అంతమైన సంవత్సరంలోని 100 కి ఆధారంగా తీసుకొని లెక్కించట పైనది.

దక్షిణాఫ్రికా సత్యాగ్రహుల సహాయానికి బ్రిటన్‌లోనిధి

లండన్, అక్టోబరు 28: దక్షిణ ఆఫ్రికాలో డా॥ మలాన్ అధర్మ శాసనాల అహింసాత్మకంగా ఉల్లంఘిస్తున్న ఆఫ్రికన్‌లు, ఇతర రంగుజాతులు కుటుంబాలకు సహాయం చేసే నిమిత్తం ఒక నిధిని ఏర్పాటుచేసి, దానికి విరివిగా విరాళాలు ఇవ్వవలసిందిగా అందరినీ కోరుతూ, 9 మంది బ్రిటిష్ ప్రముఖులు సమష్టిగా ఒక ఉత్తరాన్ని లండన్ టైమ్సు పత్రికలో ప్రకటించారు.

ఈఉత్తరంమీద లేడీ నైటింగేల్ హాస్పిటల్సు చాన్సలర్, జేమ్సు గిబ్సన్, విక్టర్ గోల్డ్, లార్డు హెమింగ్‌ఫోర్డు, జాన్ రాయల్‌లాండ్, కింగ్స్లే మార్టిన్, లేడీ ఎలిజబెత్ పేజ్‌హాం రివరెండ్ ఎరవ్ బెట్రాండ్ రస్సెల్, సంతకాలు చేశారు.

అధర్మ శాసనాలను అహింసాత్మకంగా ఉల్లంఘించడంలో భోదులకు పోయినవారి కుటుంబాలకు సహాయం చేయడం కన్నా వీరిని మనం సంభావించడానికి వేరు మార్గం లేదు. ఇట్లా సంభావించడమే ఈ ఉద్యమం పట్ల మనకు గల మెప్పుదలకు చిహ్నం. ఈ సహాయం వారికి అందేటట్లు దక్షిణ ఆఫ్రికాలో ఒక తెల్ల మనుష్యుల సంఘాన్ని నియమించి, దాని ద్వారా ఈ పని జరిపించాలని కూడా వీరు ఈ ఉత్తరంలో సూచించారు.

ఇట్టి ఉత్తరం మరి ఒకటి మాంఛస్టర్ గార్డియన్‌లో ప్రకటితమైంది. దీన్ని కూడ కాలిన్స్ వ్రాశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజినీరింగు పరీక్షా ఫలితాలు

మొదటి సంవత్సరం ఇంజినీరింగు (కొత్త నిబంధనలు)

వాల్తేరు, అక్టోబరు 28: ఈ సంవత్సరం సెప్టెంబరునెలలో జరుపబడిన ఇంజినీరింగు పరీక్షలలో యీ దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

పార్టు II

ప్రథమశ్రేణి: ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయశ్రేణి: 81 84.

లెక్కలలో ఉత్తీర్ణులు: 82 86 87 90 99 101 103 105 106 108 111 112 115 116 118.

అప్లైడ్ మెకానిక్స్: 82 83 103 118.

సివిల్ ఇంజినీరింగు II: 82 97 106.

మెకానికల్ ఇంజినీరింగు II; 82 83 87 94 95 105 107.

ఎలెక్ట్రికల్ ఇంజినీరింగు II: 82 83 87 88 92 94 110 111 115 116 117.

సర్వేయింగు: 82 83 87 88 89 91 92 93 96 97 98 103 106 110.

సివిల్ ఇంజినీరింగు: 82 83 89 94 98 100 104 106 113 114.

మెషిన్ డ్రాయింగు: 102 109.

ఎస్టిమేషన్: 82 83.

వర్క్‌షాపు: 82 83 92.

ఈ నెంబరు 85 విద్యార్థిఫలితం తరువాత ప్రకటింపబడును.

బి. ఇ. కొత్త నిబంధనలు

పార్టు II సివిల్ ఇంజినీరింగు

ప్రథమశ్రేణిలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయశ్రేణి: 173 174 175 176 177 178 179 180 181 182 183 186 187 188 189 190 191 192.

స్ట్రక్చర్ II థియరీ: 184 185.

హైడ్రాలిక్స్, హైడ్రాలిక్ II: 184 185 193.

సర్వేయింగు II: 184 185.

ఇరిగేషన్: 184 185.

శానిటరీ ఇంజనీరింగు: 184 185.

డిజైన్, డ్రాయింగు II 184 185.

డిజైన్, డ్రాయింగు III ఎవరు ఉత్తీర్ణులు కాలేదు.

బ్రాజెక్టు: 184 185.

మెకానికల్ ఇంజనీరింగు

ఆనర్స్‌లో ప్రథమ శ్రేణిలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయశ్రేణి: 194 195 196 197 198 199 200 201.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు

ప్రథమ శ్రేణిలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి: 204 205.

మెకానికల్ టెక్నాలజీ: 206 మాత్రమే.

హైడ్రాలి ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ఎలెక్ట్రికల్ ఆపరేటిన్ II థియరీ, కాలిక్యులేషన్: 206 మాత్రమే.

జనరేషన్, యుటిలైజేషన్ ఎవరు ఉత్తీర్ణులు కాలేదు.

ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, వాటర్ పవరు ఇంజనీరింగు, ఎలెక్ట్రికల్ మెజరింగు ఇన్‌స్ట్రుమెంటు, ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగు II ఎవరూ ఉత్తీర్ణులు లేదు.

వర్క్‌షాపు: 206 207 208 209.

సెప్టెం, అక్టోబరులలో జరిగిన ఎఫ్. ఇ. పార్టు II, బి. ఇన్‌స్ట్రుమెంట్ I ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

మద్రాసు నగరం ఎవరిది?

రాజాజీకి స్వామీజీ సమాధానం

(స్వకీయ విలేఖరి)

భీమవరం, అక్టోబరు 28: మద్రాసు నగరంపై ఆంధ్రులకు హక్కులేదంటూ, యిటీవల మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీ కరైకుడిలో చేసిన ప్రసంగం అర్థరహితంగా వాస్తవానికి విరుద్ధంగా ఉన్నదని స్వామీ సీతారాం నిన్న ప్రార్థనానంతర సభిలో ఉపన్యసిస్తూ చెప్పారు.

1917 లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏర్పాటైంది. ఇప్పటి రాష్ట్ర కాంగ్రెసు యేర్పడిడానికి పూర్వం చాలా కాలంగా మద్రాసులో ఉంటూ పనిచేస్తున్నది. తమిళ, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసులు రెండూ మద్రాసు నగరంపై సరిసమానమైన హక్కులు కలిగి ఉండినవి. అల్లాంటప్పుడు ఆంధ్ర కాంగ్రెసును మద్రాసునుంచి వెళ్లిపొమ్మనడం అర్థరహితం. 1949 దాకా రాజాజీ గాని, తమిళ సోదరులు గాని అంతక్రితం నిర్ణయింపబడిఉన్న సరిహద్దుల విషయంలో ఎలాంటి అభ్యంతరం లేవదీయలేదు. 1937లో రాజాజీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కోరుతూ శాసనసభి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్రమంత్రివర్గం ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి శిఫార్సుచేసింది. 1949 లో రాష్ట్ర విభజనసంఘం సరిహద్దులను నిర్ణయించునప్పుడు గూడా తమిళులు యేలాంటి అభ్యంతరాలూ చెప్పలేదు. ఇటీవలనుంచీ అయినదానికి కానిదానికి అభ్యంతరాలు వస్తున్నవి. తమిళులు, ఉత్తరాన నెల్లూరుదాకా, పడమరతిరుపతిదాకా తమదేనంటున్నారు. ఇటీవల రాజాజీ తిరుపతి వెళ్లినప్పుడు ఆయన తమిళంలో ఉపన్యసించడం యేదో అంతరార్థం ఉండి ఉంటుంది. ఈ మధ్య రాజాజీ మద్రాసులో నూటికి 68 మంది తమిళం మాట్లాడేవారని, 16 మంది తెలుగు మాట్లాడేవారని అన్నారు. ఆయన తెలివిగల న్యాయవాదిగనుక, తెలుగు తమిళం, మాతృభాషగా గలవారు యింతమంది అని చెప్పలేదు. ఖచ్చితంగా ఉన్న లెక్కలు చూస్తే, మద్రాసులో నూటికి 70 మంది తెలుగువారిని తెలుస్తుంది. ఏ దృష్టితో చూచినా, మద్రాసు నగరమును, ఒక కుటుంబంలో విభాగంలాగా మద్రాసు నగరాన్ని, ఆంధ్ర తమిళ కాంగ్రెసు సంఘాలకు ఉమ్మడి నగరంగా ఉంచాలి.

భీమవరం, అక్టోబరు 27: గుంటూరు జిల్లా మున్సబుకోర్టులో 20 వ తేదీ సాయంకాలం జరిగిన సంఘటనపై స్వామీ సీతారాంగారు ఒక ప్రకటన చేస్తూ, నేతి వెంకటాచలపతిగారిపట్ల జిల్లా మున్సబ్ గారిప్రవర్తన ఆంధ్రుల ఆత్మగౌరవంపట్ల ఎంతమాత్రమూ సమర్థనీయముగాదని విమర్శించారు.

"ఆంధ్రదేశం నడిబొడ్డులో, ఆంధ్రులలో మాట్లాడుటకు ఆంధ్రుడైనవానికి హక్కు లేకపోవడం వైపరీత్యము. ఆంధ్రులకు అవమానకరం. అందులోనూ పామరుడుగాడు, భీరువుగాడు విద్యావంతుడు స్వరాజ్య సమరయోధుడు, ఆంధ్ర సత్యాగ్రహోద్యమములో అపారమైన కృషి చేయుచున్న ఆంధ్రవీరుడు నేతి చలపతిరావుగారికే యీలాంటి అనుభవం జరుగుట శోచనీయం."

సర్కారు కచ్చేరీలకు వెళ్లు ప్రతి ఆంధ్రుడు ఆంధ్రులలోనే తన పేరు చెప్పుట, సంజాయిషీ, సాక్ష్యము నుతెలుపుట, ప్రశ్నలకు-ఉపప్రశ్నలకు ఉత్తరములిచ్చుట, సభిలలో-సమావేశములలో సంభాషణలు జరుపుట, అత్యవసరం. దీనిపై చెన్నపురి సర్కారు చర్యతీసుకొనవచ్చు- శిక్ష విధింపవచ్చును. ఆంధ్ర ప్రజల వాటిని నిర్లక్ష్యం చేయరాదు" అని స్వామీజీ హెచ్చరిస్తున్నారు.

కార్మికమంత్రి గిరిగారికి పప్పు సోమసుందరంగారివిందు

మద్రాసు, అక్టోబరు 29: నిన్న రాత్రి శ్రీ పప్పు సోమసుందరంగారు తమ స్వగృహంలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారికి విందు చేశారు. శ్రీ పత్తిపాటి సత్యనారాయణరావు, శొంఠి రామమూర్తి, మంత్రి పట్టాభిరామారావు న్యాయపతి రామారావు, పప్పు సుబ్బారావు, వివేకానందమూర్తి మొదలగు పెద్దలు వచ్చారు.

రమణ పూజ

30 వ తేది గురువారం సా. 5 నుంచి 7 గంటలవరకు 'రమణ', 24 ఎ, క్రిసెంట్ సెకండ్‌రోడ్డు, గాంధీనగర్, అడయారు మద్రాసునందు 'రమణపూజ' జరుగును శ్రీ శ్రీ ఆనందమయి పూజకువిచ్చేయుదురు.

హైదరాబాద్ పోలీసుకాల్పులు

శ్రీ ప్రాణేశాచార్యసాక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్ 28: "ఇతరరాష్ట్రాలనుంచి హైదరాబాదుకు రప్పించబడ్డ ఉద్యోగులు విజేతలవలె ప్రవర్తిస్తున్నారన్న భావం సంస్థానంలో ఉన్నది. అయితే ఈ అసంతృప్తిని తొలగించటానికి తగిన చర్యలను కాంగ్రెసు ప్రభుత్వం తీసుకున్నది" అని హైదరాబాద్ ప్రదేశ కాంగ్రెస్ కార్యదర్శి జె. కె. ప్రాణేశాచార్యగారు నేడు ముల్కీ ఆందోళన వాదులపై జరిగిన పోలీసు కాల్పులనుగురించి విచారిస్తున్న న్యాయస్థానంలో సాక్ష్యంఇస్తూ తన అభిప్రాయం వెల్లడించారు.

సెప్టెంబర్ 4 వ తేదీన సిటీకాలేజి దగ్గర జరిగిన సంఘటనలను వర్ణిస్తూ ఈయన ఈ అభిప్రాయాన్ని ప్రకటించారు. కాంగ్రెసుప్రభుత్వం అధికారంలోకివచ్చిన తరవాత ఇతర ప్రాంతాల ఉద్యోగుల్లో చాలామందిని పంపివేసిందనీ, అత్యావసరమయితేనే తప్ప ఇతరరాష్ట్రాలవారిని తీసుకొనటంలేదనీ ఆయన తెలియజేశారు.

ఆనాడు అక్కడి విద్యార్థులు చెదిరిపోతారని హామీ ఇస్తారా అని వారి నాయకులను అడిగగా విద్యార్థులు కాని వారు కూడా చాలామంది అక్కడ ఉన్నందువల్ల తాము హామీని ఇవ్వలేమన్నారు. విద్యార్థుల్లో ఆల్ హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ అనేకమ్యూనిస్టు సంస్థ. ఇతరవర్గాభిమానులతో ఏర్పడ్డ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అని రెండు ఉన్నవి. వాటిలో రెండవదానిదే పై చేయగా ఉన్నప్పటికీ విద్యార్థులందరి మీదా ఎవ్వరికీ పలుకుబడిలేదు.

కాంగ్రెసు సభ్యుడు జి. రామాచారిగారు (ఎం. ఎల్. ఏ) హితరక్షా సమితిని సమర్థించినందువల్ల ముల్కీ ఉద్యమం బలపడిందని నేను అనుకోను అని ఆయన తెలియజేశారు.

వరంగల్ జిల్లాకాంగ్రెసు కార్యదర్శి చెప్పినట్లుగా ఒక జూనియర్ టీచరుకు ప్రమోషన్ ఇవ్వనందువల్లనే ఉద్యమం బయలుదేరిందని వరంగల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పార్థసారథిగారు తనతో చెప్పినట్లు ఆయన తెలియజేశారు.

కొండాలక్ష్మణ్ (ఎం. ఎల్. ఏ) గారుకూడా సాక్ష్యం ఇచ్చారు. స్వ.వి.

అణ్వస్త్ర విలయం నుంచి రక్షించగలిగింది సమితే

సమాచారశాఖ మంత్రి అభిప్రాయం

పాట్నా, అక్టోబరు 28: భారత ప్రభుత్వ సమాచార శాఖామంత్రి డా॥ బి. వి. కేస్కార్ ఈవేళ ఇక్కడి యూనివర్సిటీ సెనేట్ హాలులో ఉపన్యసిస్తూ, ప్రపంచాన్ని అణ్వస్త్ర విలయం నుంచి సంరక్షించగల పంథ అంటూ ఏదైనావుంటే అది ఐక్యరాజ్య సమితే అనీ దీనిలోవున్న లోటుపాట్లను సరిదిద్ది అది యింకా బలీయంగా సమర్థంగా తయారయ్యేటట్లు చేయడం ఆవశ్యకమనీ, హెచ్చరిక చేశారు.

"ఈనాడు సమితిలో నాలుగోవంతు రాజ్యాలు తక్కిన అన్నిరాజ్యాలకూ ఇష్టమైన లేకపోయినా సరే తమనుంచి చెల్లించుకోగలుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి ఇలా యేకొన్ని రాజ్యాలకోసారా ప్రపంచానికంతకీ ప్రాతినిధ్యంవహించేటట్టు చెయ్యాలి. కాశ్మీర్ విషయంలో సమితి ప్రదర్శించిన ధోరణిపట్ల అధిక్షేపణగా ఇండియా ఐక్యరాజ్య సమితినుంచి ఉపసంహరించుకోవాలని కొంతమంది సూచించారు. రష్యా అంతటి రాజ్యమే ఐక్యరాజ్య సమితి తీర్మానాలు తనకు ఎంతమాత్రం రుచించకపోయి, సమితిలోనుంచి ఉపసంహరించుకోలేదు. మనబోటిరాజ్యం ప్రపంచంలో మరొకటి వుందికదా అని మనం సాంత్వనపడడమే కాదు సంతోషించాలి."

హైదరాబాద్ కాంగ్రెసు ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబర్ 28: హైదరాబాద్ రాష్ట్రంలో కాంగ్రెసుస్థానిక సంఘాల, కార్యవర్గాల ఎన్నికలలో భారత స్టేట్స్‌కాన్సిల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తిరావుగారిని చీఫ్ రిటర్నింగ్ ఉద్యోగిగా అఖిలభారత కాంగ్రెస్ సంఘం నియమించిందని రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి బకర్ అలీమీర్జాగారు నేడిక్కడ ప్రకటించారు. ఈ నియామకం రాష్ట్రకాంగ్రెస్ సంఘం కోరికమీద జరిగింది.

మిర్జాగారు ఈవేళనే ఢిల్లీనుంచి తిరిగివచ్చారు. ఎన్నిక లేదీలమీద ఎ. ఐ. సి. సి. ఈ కిందివిధ్వట్లను చేసిందని ఆయన తెలియజేశారు.

నామినేషన్ల దాఖలుకు తుదిరోజు నవంబర్ 8; స్క్రూటినీ నవంబర్ 10; ఉపసంహరణకు తుదిరోజు నవంబర్ 12; పోలింగ్ నవంబర్ 17.

మీర్జాగారు ప్రధానినెహ్రూ, మౌలానా అజాద్‌లను, కాంగ్రెస్ కార్యదర్శులనూ, ప్లానింగ్ కమిషన్ సభ్యులనూ కలుసుకున్నారు: జనవరిలో హైదరాబాదులో జరిగే అఖిలభారత కాంగ్రెసు మహాసభినుగురించి కాంగ్రెస్ నాయకులతో చర్చించారు. (స్వ. వి.)

కెన్యా ఆఫ్రికన్ నాయకుల ప్రకటన

(1-వ పేజి తరువాయి)

ఈ సందర్భంలో ఆఫ్రికన్‌లంతా చాలాఉచితంగా ప్రవర్తించారు. ఆఫ్రికన్‌లు సాయుధమైన తిరుగుబాటుచేస్తారని అనడానికి అసలు ఎవ్వరుఅస్కారం కన్పించదు. అదీకాక ఆఫ్రికన్‌లు అహింసాయుతంగా ఉద్యమాన్ని నడుపుకోవాలనుకుంటున్నారు. మొత్తం మీద ఇది చెప్పకతప్పదు. పోలీసులు, సైనికులు రిజర్వేషన్స్‌లో సాగించిన దౌర్జన్యకాండ ప్రజలలో వారిపట్ల, ప్రభుత్వంపట్ల గూడా అసహ్యభావాన్ని కల్గించింది. పోలీసులు ప్రజలను అనవసరంగా కొట్టారు. బాధలు పెట్టారు. ఈ ప్రభుత్వంతాలూకు పోలీసులు, సైనికులు దొంగతనాలు గూడా చేసారు.

కెన్యా ఆఫ్రికన్‌ల తరపున ఈయన తమ కోర్కెలను ఒక జాబితాగా ప్రకటించారు. రెపు బ్రిటిష్ వలసమంత్రి ఆలివర్ లిటిల్‌టన్ ఇప్పటికు వచ్చిన ప్పుడు కెన్యా ఆఫ్రికన్ యూనియన్ కొత్త కార్యవర్గం వీటిని ఆయనముందు వుంచుతుంది. అవి ఇవి:- (1) జాతిభేద శాసనాలను రద్దుయా చేలి. (2) మానవహక్కుల ప్రణాళికను కెన్యాలో అమలు జరపాలి. (3) ఆఫ్రికన్ భూమి కావాలంటున్నారు. ఆకోర్కెను తీర్చాలి. (4) కెన్యాలో అన్ని జాతులవారికి సమాన విద్యాసౌకర్యాలు కల్పించాలి. (5) నామినేషన్ పద్ధతిని రద్దుచేసి, ఎన్నికలపద్ధతిని అమలు జరపాలి. ఏషియన్‌లకు ఆఫ్రికన్‌లకు, యూరోపియన్‌లకు ఒకే ఓటర్ల జాబితాను తయారుచెయ్యాలి. ఆఫ్రికన్‌లకు ఆఫ్రికాలో కానివారికి కెన్యా కౌన్సిల్‌లో సమాన ప్రాతినిధ్యం అనధికారవర్గాలు రెండింటిలోను ప్రసాదించాలి (6) మునిసిపల్ కౌన్సిళ్లకు, జిల్లాబోర్డులకు ఆఫ్రికన్‌లను ఎన్నుకోవాలి. (7) ట్రేడ్ యూనియన్‌లకు స్వేచ్ఛగా పనిచేసుకొనే సావకాశాన్ని కల్పించాలి. (8) కమిషన్లు ఉద్యోగులుగా పనిచేసే అవకాశం ఆఫ్రికన్‌లకు గూడా కల్గించాలి. ప్రభుత్వోద్యోగాలలో పెద్ద పదవుల్లో ఆఫ్రికన్‌లను గూడా నియమించాలి. (9) ఎంతపనికి అంతజీతం ఏర్పాటుచేస్తూ, కనీసవేతనాల స్కేలును 1/8 వంతు పెంచాలి. (10) వాక్ స్వాతంత్ర్యం, సభా స్వాతంత్ర్యం వుండాలి. (11) దేశంలో అన్నిభూములను సర్వేచేయడానికి వీలుగా రాయల్ కమిషన్ అధికారాలను పెంచాలి. (12) ఈమధ్యప్రకటించిన దమనశాసనాలన్నింటిని త్వరలో రద్దుచేయాలి. (13)అత్యవసర స్థితిని ప్రకటించిన దగ్గర నుంచీ అరెస్టు చేసిన వారిని విడుదలన్నా చెయ్యాలి; లేదా విచారించాలి. (14) స్వతంత్రమైన ఆఫ్రికన్ పత్రికలను పారంభించుకొనే సావకాశాన్ని కల్పించాలి. (15) కెన్యా ఆఫ్రికన్ యూనియన్ కార్యకలాపాలను నిరోధించడానికి విధించిన నిర్బంధాల నన్నింటిని తొలగించాలి (16) కెన్యాలో వివిధజాతుల మధ్య సామరస్యాన్ని పెంపొందించడానికి ఒక సామరస్య సంఘాన్ని నియమించవలసిందని గూడా ఈ ప్రకటనలో వారు సూచించారు.

ఈ లోపున కెన్యా గవర్నరు గూడా, తాము అమలు జరుపదలచుకొన్న ఆర్థిక సామాజిక కార్యక్రమాన్ని ప్రకటించారు. అయితే ఇప్పుడు దీన్ని లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో పెట్టేందుకు అనువుగా పరిస్థితులు లేవు గనుక, కొంతకాలం వీటిని మురగపెట్టడం జరుగుతున్నదని ఈ గవర్నరు వ్యక్తం చేసారు.

ప్రకాశంగారు వేసిన ఎన్నిక దావా

మదరాసు, అక్టోబరు 29: ఎల్కన్ ట్రిబ్యునల్ ఇవాళ ప్రతివాదులు తరపున హార్బరు నియోజకవర్గమునుండి డా॥ కృష్ణారావుగారి ఎన్నిక చెల్లనేరదని శ్రీ ప్రకాశంగారి ఎన్నిక పిటిషన్‌పై తెల్పిన అక్షేపణను నిరాకరించారు

అజాగ్రత్తవలన, ప్రమాద వశాత్ ఈ దావాకు సంబంధించి సక్రమముగా నామినేటు చేయబడిన 7 గుర్తు ప్రతివాదులుగ చేర్చలేదని వారిని కూడ ప్రతివాదులుగ చేర్చుటకు అనుమతించవలెనని అర్జీ పెట్టుకున్నారు.

"ప్రజాప్రాతినిధ్యపుచట్టము సెక్షన్ 80 క్రింద చట్టములో విధించిన రీతిని దాఖలు అయిన పిటిషన్ ద్వారానే ఎన్నిక చెల్లనేరదని కోరవలసి వుందని ఈ దావాలో పిటిషన్ సక్రమముగ దాఖలు చేయబడలేదని, ట్రిబ్యునల్ కు విచారించే అధికారము లేదని" ప్రతివాదుల తరపున వాదించబడింది.

"శెక్షన్ 90 (2) ననుసరించి ఎన్నిక పిటిషన్లు విచారణకు సవిశే ప్రాసీజరు కోడ్ వర్తింప జేయబడిందని కనుక ట్రిబ్యునల్‌కు అర్థరు 1 రూలు (10) క్రింద పిటిషన్ దారు కోరిన వారిని ప్రతివాదులుగ చేర్చుటకు అధికారము గలదని" పిటిషనర్ తరపున వాదించబడింది.

"గరభాస్తులో కోరినట్లు వారిని ఎన్నిక పిటిషన్‌లో ప్రతివాదులుగ చేర్చుటకు ట్రిబ్యునల్‌కు అధికారము లేదనే వాదము అంగీకరించ లేకుండా వున్నాము పొరపాటున, ప్రమాదవశాత్ వీరిని ప్రతివాదులుగ చేర్చుట మరిచిపోయినట్లు పిటిషనర్ దాఖలు చేసిన అపిడవిట్‌లో చెప్పారు అందువలన పిటిషనర్ అజాగ్రత్తి తుంతియం కాకపోయినప్పటికీ బుద్ధిపూర్వకంగ వీరిని ప్రతివాదులుగ చేర్చలేదని భావించుటకు సాధ్యముకాదు." అనిచెప్పి అర్జీని అంగీకరించి మిగిలిన ప్రతివాదులకు నోటీసు ఇవ్వాలని తీర్పు ఇచ్చి కేసును నవంబరు 5 లేదికి వాయిదా వేశారు.

"పంచాయితీలకు యితోధిక అధికారాలు, అవకాశాలు కల్పించాలి"

ప. గోదావరిజిల్లా పంచాయతీ మహాసభ అధ్యక్షులు మూర్తిరాజుగారి విజ్ఞప్తి

భీమవరం, అక్టో 28: గ్రామాలలో ఆరోగ్యవసతులు, మంచినీటి సరఫరా సౌకర్యాలు, రోడ్లనిర్మాణం యిత్యాది అభివృద్ధికరమైన పనులు చేయుటకు, పంచాయితీల ఆదాయాధారాలు చాలా పరిమితిగా ఉన్నవి. ఆదాయము పెంప

ప. గోదావరిజిల్లా బోర్డు వ్యవహారాలు

ప్రస్తుత అధ్యక్షుణ్ణి మార్చవద్దని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గానికి బోర్డు కాంగ్రెసుసభ్యుల విజ్ఞప్తి

ఏలూరు, అక్టో 26 "శాంతియుత వాతావరణంలో నడుచిపోతూ ఉన్న జిల్లా బోర్డు పరిపాలనా వ్యవహారాలలో ఈ కొద్ది వ్యవధిలోనూ, ఎట్టి అనవసర మార్పులూ చెయవలదని, ప్రస్తుతాధ్యక్షులైన శ్రీ మాగంటి సీతారామదాసుగారికే అవసరమైనసలహా సంప్రతింపులిస్తూ బోర్డును నడిపించవలసినదిగాను ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని, మిగిలిన ప్రదేశకాంగ్రెసు కార్యవర్గ సభ్యులనూ కోరుతూ, పశ్చిమగోదావరిజిల్లా బోర్డులో కాంగ్రెసుపార్టీకి చెందినట్టివన్నీ, పార్టీని బలపరుస్తున్నట్టివన్నీ 28 మంది సభ్యులు సంతకాలు చేసి, విజ్ఞప్తి పంపారు. బోర్డుమొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 40 యై ఉంది.

విజ్ఞప్తిలో ఈ క్రింది విషయాలు ఉదహరింపబడ్డాయి "మా జిల్లాబోర్డు పరిపాలన సక్రమంగా లేదని ప. గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు (శ్రీ అల్లూరి భాపినీడుగారు) మీకు తెలిపినట్లు మాకు తెలియవచ్చింది. ఇదెంత మాత్రమూ న్యాయమైనదీ, సక్రమమైనదీకాదు. ఇది కేవలం జిల్లాబోర్డు అధ్యక్షులకూ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులకూ గల వ్యక్తిగత భేదాభిప్రాయాలను పురస్కరించుకొని చేయబడిన అభూతకల్పన అని మనవి చేస్తున్నాము.

బోర్డు అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామదాసుగారు, బోర్డు వ్యవహారాలను, సక్రమంగా నూ, సమర్థతతోనూ, ప్రజాభిప్రాయాని కనుగుణంగానూ నడుపుచున్నారని రుజువుచేయగలము. పరిస్థితులిలా ఉంటే, మాఅధ్యక్షులవారు తమ అధ్యక్షస్థానానికి రాజీనామా యివ్వడానికి అంగీకరించవలసిందిగా తమర్ని కోరుతూ లేఖ అందజేసినట్లు మాకు తెలుస్తోంది దానిమీద తమ రాబోయే దర్శ తీసికోవలదని కోరుతున్నాము."

కాంగ్రెసుపార్టీ తీర్మానం

ఇది యిలా ఉండగా, ఈవిషయమై కూలూలించే నిమిత్తం, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు ప. గోదావరిజిల్లా బోర్డు కాంగ్రెసుపార్టీ సమావేశ మొకదాన్ని, మొన్న బుధవారంనాడు తణుకులో యేర్పరచారు ఆ సమావేశానికి బోర్డు కాంగ్రెసుపార్టీ సభ్యులు 34 గురికి 20 మంది హాజరయ్యారు.

ఆ సమావేశంలో ఈ క్రింది తీర్మానం అంగీకరింపబడింది ప. గోదావరి బోర్డు కాంగ్రెసుపార్టీ నాయకుడు (మాగంటి సీతారామదాసుగారు) పార్టీ నియమావళికి వ్యతిరేకంగా, తమ జిల్లాబోర్డు అధ్యక్షస్థానానికి రాజీనామా యిచ్చుటకు అంగీకారం తెల్పటానికి సిందిగా, ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులవార్కి లేఖ వ్రాయడంలో వారి చర్య సక్రమమైంది కాదని ఈ సమావేశం వారభిప్రాయపడుతూ, పార్టీ నియమావళి ప్రకారం ఈ విషయం చర్చించేందుకు 15 రోజులలోగా పరిణామైన వ్యవధియిచ్చి, పార్టీ ప్రత్యేక సమావేశం పిలవవలసిందిగా పార్టీనాయకుని కోరుతున్నారు. పార్టీ నియమావళికి వ్యతిరేకంగా రాజీనామా యివ్వడానికి అనుమతి కోరుతూ అధ్యక్షులు వ్రాసిన జాబుమీద ఎట్టి చర్య తీసుకోవద్దనీ, ఈ విషయం చర్చించేందుకు పిలవబడనున్న బోర్డు కాంగ్రెసు పార్టీ ప్రత్యేక సమావేశంవారి అభిప్రాయం వచ్చేవరకూ వేచి యుండవలసిందనీ, ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుణ్ని కోరుతూ తీర్మానించారు. ఈ తీర్మానానికి ఇద్దరు సభ్యులు మాత్రం వ్యతిరేకాభిప్రాయం తెలిపారు.

తర్వాత మధ్యాహ్నం బోర్డు సమావేశం శ్రీ మా. సీతారామదాసుగారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మొత్తం 40 మందికి 37 గురు సభ్యులు హాజరయ్యారు. బోర్డువారు కొవ్వూరు సంస్కృత బాలికా పాఠశాలకు రు200 ఏలూరు గోసంరక్షణ సమితికి రు100/- విరాళమిచ్చారు. ఒక బి. యిడి విద్యార్థికి నెల 1 కి రు 50/- చొ॥, విజయవాడ వ్యాయామ కళాశాలలో చదువుతున్న ఒక హయ్యారు, 2 రు లోయరు గ్రేడువిద్యార్థులకు సగం స్టయిఫెండూ మంజూరు చేశారు. జంగారెడ్డి గూడెం హైస్కూలులోనే సంస్కృత తరగతులు తెరచేందుకు అంగీకరించారు.

8 తాలూకాలను 8 ఆంబోనులను రు 6400/-ఖరీదుతో కొని సప్లయి చేసేందుకు నిర్ణయించారు.

అక్టోబరు, నవంబరు నెలల్లో ఈ జిల్లాలో పర్యటించనున్న మద్రాసు ప్రధానామాత్యులు శ్రీ సి. రాజగోపాలాచార్యులు గార్కి, స్థానిక పరిపాలనా శాఖా మాత్యులు ఎన్. శంకరరెడ్డిగార్కి, విద్యాశాఖా మాత్యులు శ్రీ ఎం. బి. కృష్ణరావుగార్కి స్వాగతపత్రాలు యివ్వడానికి తీర్మానించారు. (స్వ. వి.)

విశాఖ వాల్తేరు రైలుమార్గంపై దుర్మరణం

విశాఖపట్టణము, అక్టోబరు 27: అభియి సంవత్సరములు స్త్రీ నుండెయున్న విశాఖపట్టణమూ వాల్తేరూ రైలు బుమీద దొరికింది. కొన్నిగజాలపైగా ర్కులు పూర్తిగా తినివేసిన పుర్రె ంద

ఈమెదగ్గర ఆసుపత్రివీడిలో ఈమె ప్పలమ్మ అనిఈ మెకడుపునొప్పి బాధపడుతూ ంది ని ఉంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖజిల్లా నుంచి చేనేత పారిశ్రామికుల వలస

జిల్లా చేనేత కాంగ్రెస్ సమావేశంలో కార్యదర్శి ప్రకటన

విశాఖపటణము. అక్టోబరు 26: ఈ జిల్లా చేనేత కార్మికుల సర్వసభ్య సమావేశము నిన్న ఆర్. వానుమంతురావుగారి అధ్యక్షతను జరిగింది. పంచెలు, చీరలు చేనేత పరిశ్రమకు కిటాయిస్తూ ఉత్తరవులు జారీచేయవలసిందని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి యార్రా రామారావుగారు, తిమని చేదికలో సుమారు రూ 25 లక్షల ఖరీదుగల గుడ్డ అమ్మకములేకుండా నిలిచిపోయినదని యీచేనేత కార్మికులు జీవనోపాధి కొరకు జిల్లా వదిలి వేసి ఇతర జిల్లాలకు వలసపోతున్నారనీ, వెంటనే కేంద్రప్రభుత్వముకల్పించుకుని వీరి దుస్థితి తప్పించాలనీ అన్నారు.

ప్రగడకోటయ్య (యం. ఎల్. ఎ) చేనేత కార్మికసమస్య కేవలమూ రూపాయి ఆణాపైసాలు కావనీ 200 లక్షల ప్రజానీకము ప్రాణములకూ తుదిబ్రాహకం సంబంధించిన సమస్యనీ అన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వము జాప్యముచేయక ఈ సమస్యవిషయము శ్రద్ధవహించి చేనేతపరిశ్రమకు కావలసినంత బట్టాచేనేత పారిశ్రామికులే ఉత్పత్తి చేయగలరనీ అన్నారు. డాపర్తి వానుమంతురావుగారు, చేనేతపారిశ్రామికులు కష్టాలను చెప్పి రాష్ట్రమంతటా సమంబరు మొదటివారం చేనేత పరిశ్రమవారం జరపాలన్నారు.

ప్రత్తిధరలలో కలిగిన తగ్గుదలతో సమన్వయించి నూలు ధరలు తగ్గించి, చేనేత కార్మికులకు నూలు సరఫరా చేయాలనీ నిలువవుండి పోయిన చేనేత బట్టను అమ్మేసదుపాయములు కల్పించుటకొరకు కేంద్రప్రభుత్వము కోటి రూపాయలు మంజూరు చేయాలి. కోఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రారుగారి పర్యవేక్షణక్రింద బట్టల అమ్మకమునకు ఒక మోటారు వాను ఏర్పాటు చేయాలి. సెలకు 1,25,000 నూలు బేళ్లు ప్రత్యేకించి సరఫరా చేయాలి అని తీర్మానాలు చేశారు. నవంబరు మొదటివారం చేనేతపరిశ్రమ వారం శాంతియుతంగా రాష్ట్రమంతటా జరుపుటకు నిశ్చయించారు. (స్వ. వి)

శ్రీకాకుళంజిల్లాలో స్థితి

శ్రీకాకుళం, అక్టోబరు 26: ఈ జిల్లా చేనేత కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము నిన్న నిక్కడ జొత్సు గణపతిగారి అధ్యక్షతను జరిగింది. చేనేతకాంగ్రెస్ అధ్యక్షు, కార్యదర్శులు కాశిన బసవరాజు, ప్రగడకోటయ్య (ఎం.ఎల్.ఎ) గారలు హాజరైనారు. జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి మొర్రి చంద్రశేఖరరావుగారు జిల్లాలోని దాదాపు రెండు లక్షల చేనేత పారిశ్రామికులు పూట పనిలేక దినపస్తులతో గడుపుతున్నారని, కొందరు బిక్షాటనముకూడ చేస్తున్నారనీ అన్నారు. 30 చేనేత సహకార సంఘాలు సభ్యులైన 4000 మగ్గాలవారికికూడ పనిచెప్పలేనిస్థితిలో వున్నాయి. వాటికి అప్పలివ్వవలసిన జిల్లా సెంట్రల్ బాంకు యీ నాటులో ఒక రూపాయికూడ అప్పపెట్టలేదు. ప్రభుత్వం చేనేతపరిశ్రమకు బట్టల యంత్రాలనుండి శాశ్వతరక్షణ కల్పించాలి అన్నారు. ప్రగటకోటయ్యగారు బట్టలయంత్రాల పోటీనుంచి చేనేత పరిశ్రమకు రక్షణ కలిగినదనాడు, యిప్పుడు చేనేతపై ఆధారపడియున్న రెండుకోట్లు ప్రజలుగాక, నిరుద్యోగులైయున్న మరికొన్నికోట్ల ప్రజలకు వృత్తియే కల్పడి, సుఖజీవనము చేయగలరన్నారు. చేనేత సహకార సంఘాల స్థాపనావసరము ఇండియా ప్రభుత్వము గుర్తించడం సంతోషమే. అయితే వాటితో చేనేతపరిశ్రమకు రక్షణ యేర్పడదు. చాలినంతనూలు అవసరమైన సంబర్లలో లభించాలి. చేనేతమిల్లులకు లభిస్తున్నధరలకే నూలు చేనేతకు అందాలి. యీ నూలు కొని సభ్యులకు పంచి పని యివ్వటానికి కావలసిన పెట్టుబడిసౌకర్యాలు సహకారసంఘాలకు వుండాలి అన్నారు. బసవరాజుగారు నవంబరు మొదటివారంలో చేనేతరక్షణవారోత్సవాన్ని జిల్లా అంతటా జరపాలన్నారు. శాంతియుతమైన ప్రదర్శనములు, సభలు జరిపి, చేనేతకు చీరలు, ధోవతుల వుత్పత్తిని కేటాయించాలని భారతి ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానములు చేసి ప్రభుత్వానికి, పత్రికలకు పంపాలన్నారు. ఇవే కోర్కెలతో తీర్మానాలు చేయబడినవి. జేట్టి రామమూర్తిగారి వందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

సిటీబస్ సర్వీసు

విజయనగరం. అక్టో. 28: విజయనగరంలో బి. ఎన్ రైల్వేసిటీ బుకింగు ఏజన్సీవారు సిటీబస్ సర్వీసు ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సర్వీసుకి నవంబరు 1. వ తారీఖున ప్రారంభోత్సవం జరుపబడుతుంది. (స్వ. వి.)

పార్టీకక్షలు మాని కలసి పనిచేయాలి

విజయవాడ కౌన్సిలర్లకు కాళేశ్వరావుగారి సలహా

విజయవాడ, అక్టోబరు 26: "మున్సిపాలిటీ వ్యవహారాలలో, ముఖ్యంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించు విషయంలో పార్టీ కక్షలుమాని కలసి పని చేయాలి. ఎన్నిక అవగానే పార్టీలను మరచిపోవాలి" అని అయ్యదేవర కాళేశ్వర రావుగారు, యీ 24 వ తేదీ సాయంత్రం పట్టణ వర్తకసంఘంవారు యిటీవలి మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెసు అభ్యర్థుల గౌరవార్థం హిందూ హైస్కూలులో యేర్పాటుచేసిన అల్పాహార విందు సభలో ప్రసంగిస్తూ, కౌన్సిలర్లకు సలహాయిచ్చారు.

కాంగ్రెసు అభ్యర్థులు 14 గురున్నూ మరుపిళ్లి చిట్టి, యివటూరి కోటేశ్వరావు, పాటిబండ సుందరరావు, మహావాది వెంకటప్పయ్య, దోమా రెంకటస్వామి గుప్త ప్రభృతులు, పాల్గొన్నారు. మాజేటి రామమోహనరావుగారు అధ్యక్షతవహించారు.

పాటిబండ్ల సుందరరావుగారు ప్రసంగిస్తూ కౌన్సిలర్లు పార్టీపట్టింపులు లేకుండా, కలుపుగోలుతనంగా వ్యవహరించాలని సలహాయిచ్చారు. మున్సిపాల్టీ దావాల విషయం ప్రస్తావిస్తూ, "మున్సిపాలిటీ అంటే ఒకవ్యక్తి అన్నమాట. ఆ వ్యక్తికి పరువు మర్యాద అవసరం. ఈ మున్సిపాలిటీమీద ఎన్నో దావాలు కోర్టులో ఉన్నవి. ఇది పరువుతక్కువ. మున్సిపాలిటీకి న్యాయశాస్త్ర సలహాదార్లున్నారు. వారి సలహాప్రకారం చేస్తే యిన్ని దావాలకు ఆస్కారం ఉండదనుకొంటాను. అనవసరంగా ప్రజలసొమ్ము కోర్టులకు ఖర్చు పెట్టకండి" అని అన్నారు.

విజయవాడ పట్టణాన్ని అన్ని విధాలా వృద్ధిచేయుటకు ప్రభుత్వంతో కలిసి కట్టుగా వ్యవహరించాలని, దీనిని ఒక యజ్ఞస్థలంగా చేయాలని అన్నారు.

మగవాళ్ళ పరిపాలన సక్రమంగా నిర్వహించలేనపుడు చివరకు ఆడవాళ్ళే పరిపాలన కైవశం చేసుకోవడం ఉత్తమమని సూచించారు.

అయ్యదేవర కాళేశ్వరావుగారు తమ ప్రసంగంలో విజయవాడ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు బాగా గెలుస్తుందను కొన్నాను. కాని ఫలితాలు నాకు చాలా విచారాన్ని కల్గించాయి. ముస్లింఅభ్యర్థులు ఒడిపోవడం చాలా విచారకరం. కాంగ్రెసులో లోపాలున్నవి. కాంగ్రెసులోని నాయకులలోని లోపాలు సవరించుకొంటే గాని ఆంధ్రలో కాంగ్రెసు పటిష్టం కాలేదు" అని అన్నారు.

జంధ్యాల దక్షిణామూర్తిగారు ప్రసంగిస్తూ, కాంగ్రెసు అభ్యర్థుల పేలెక్కలలో భేదాభిప్రాయాలవల్ల కొన్నిసీట్లు పోయాయి. అందువల్ల నేర్కింగ మెజారిటీ రాలేదు" అని అన్నారు.

పోతిన గణపతిపాత్రుడు, మాజేటి రామమోహన రావుగారలు ప్రసంగములు అనంతరము చింతాసర్వాండిగారి వందనాలతో కార్యక్రమం ముగిసింది. (స్వ. వి.)

రాజకీయ బాధితుని కిచ్చిన భూమిపై దావా

తెనాలి, అక్టోబరు 24: దోనేపూడి వాస్తవ్యుడు వి. వి. కృష్ణయ్యగారికి రాజకీయ బాధితుడుగా, ఇవ్వబడిన భూమి విషయమై వచ్చిన దావా కృష్ణయ్యగారికి అనుకూలంగా పరిష్కారమైంది. ఈ దావాలో వాదులు ఇదివరలో ఈ భూమిని ఆక్రమించుకొని వున్న ధనిక రైతులు సుంకు కుటుంబరావు, గుమ్మడి వీరయ్య మొదలగువారు. రేపల్లె జిల్లా కోర్టు మునసబుగారు దావా విచారించి, ప్రతివాదికి అనుకూలంగా తీర్పుచెప్పారు. వాదులు ప్రతివాదికి ఖర్చులుకూడా ఇవ్వాలని నిర్ణయించారు. వాదుల తరపున వేదాంతం లక్ష్మీపతి, ప్రతివాది తరపున మన్నెపల్లి శ్రీరాములు, పోలవరపు రామబ్రహ్మం గారు వాదించారు. (స్వ. వి.)

తూర్పు కృష్ణాలో పంచాయతీ ఎన్నికలు

కాంగ్రెసు పాల్గొనదు

బందరు అక్టోబరు 27: తూర్పు కృష్ణా కాంగ్రెసు మహా జనసభ, కాంగ్రెసు కార్యకర్తల సమష్టి సమావేశం మొన్న సాయంకాలం, కాశీనాథునిపూర్ణ మల్లికార్జునుడిగారి అధ్యక్షతన, తూ. కృష్ణా కాంగ్రెసు కార్యాలయంలో జరిగినది. రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసు పాల్గొనాలా లేదా అన్న విషయంపై దీర్ఘచర్చలు జరిగిన తర్వాత, పంచాయితీ ఎన్నికలలో, కాంగ్రెసుపార్టీ పోటీ చేయదని సభివారు తీర్మానించారు.

కాకినాడ "స్త్రీ" రిజర్వుడు సీటు

పోటీ లేకుండా శ్రీమతి ఆనందభారతి ఎన్నిక

కాకినాడ, అక్టోబరు 27: 27 వ వార్డు మ్యునిసిపాలిటీ (కాకినాడ) రిజర్వుడు "స్త్రీ" స్థానమునకు శ్రీమతి ఆనందభారతి పోటీ లేకుండ ఎన్నుకొనబడును. 25-10-52 ని శ్రీమతి మామిడి సత్తెమ్మ, శ్రీమతి చోడిపల్లి రమణాబాయిగార్లు తమ నామినేషన్లు ఉపసంహరించుకొన్నారు. (స్వ. వి.)

రాజమండ్రిలో జూదపు శాలలు

రాజమండ్రి, అక్టోబరు 26: గౌతమీ జీవకారుణ్య సంఘ సంస్థాపకులు కారుణ్యానందస్వామి, గౌరవ కార్యదర్శి కనకం అప్పలస్వామిగారలు, యీ నెల 22 వ తేదీన, రాజమండ్రి ట్రావెలర్స్ బంగాళాలో మకాంచేసి ఉన్న తూర్పు గోదావరిజిల్లా కలెక్టరును కలుసుకొని, చట్టబాణంలో జూదపు శాలలు ప్రజలను దోచుకొంటున్నవని, యీ కరవుకోజుల్లో పేద ప్రజలను నాశనంచేసే, యీ శాలలకు అనుమతి యివ్వడం చాలా అన్యాయమని, వీటిని వెంటనే ఎత్తివేయించవలెనని విజ్ఞప్తి చేశారు.

జూదపుశాలలవల్ల కలుగుతూన్న కష్టనష్టాలను గురించి ఒక నివేదిక అందజేశారు. వీటిని తీసివేయించెదమని కలెక్టరుగారు చెప్పినట్లు తెలుస్తున్నది.

కేంద్రసాంఘిక పునరావాస సంఘం

కుమారి పద్మజానాయుడు అధ్యక్షతను సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 27: కేంద్ర సాంఘిక పునరావాససంఘం నిన్నటి దినం కుమారి పద్మజా నాయుడు అధ్యక్షతక్రింద సమావేశమైంది. భారత ప్రధాని నిధినుంచి 5 వేల రూ. లలంఘన విరాళంతో సహా 32 వేల రూ. లను ఆ సందర్భంలో ముఖ్యమంత్రి రామకృష్ణ రావుగారు పునరావాస కార్యకలాపాలకని చెప్పి ఆ సంఘంపరంగా అప్పగించారు. ఈసమస్యకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించి రావడానికై కుమారి పద్మజానాయుడు నాయకత్వాన వలసురిని బీదరు జిల్లా కున్ను, అయిదుగురిని ఉస్మానాబాదుకున్నూ పంపడానికి సభవారు నిశ్చయించారు.

కొత్తగూడెంలో కొత్తసంఘాలు

కొత్తగూడెం, అక్టోబరు 25: భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సంఘమొకటి నిన్నటి దినం ఇక్కడ ఏర్పాటు చేయబడింది. వరంగల్లు జిల్లాకాంగ్రెసు అధ్యక్షులైన బొమ్మకంటి సత్యనారాయణగారు అధ్యక్షులుగాను, టి. రాములుగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడినారు.

ఇక్కడి బియ్యంయరలో పని చేస్తున్న కార్మికులందరూ మొన్న గురువారంనాడు దావూద్ హుసేన్ గారి అధ్యక్షతను సమావేశమై తమమంచి చెడ్డలు గమనించుటకు ఒకయూనియన్ ఏర్పాటు చేసుకొన్నారు. ఆ యూనియనుకు షేక్ దావూదుగారు అధ్యక్షులుగాను, యం. కనకయ్యగారు ఉపాధ్యక్షులుగాను, తమ్మిశెట్టి రాములుగారు ప్రధాన కార్యదర్శిగాను, ఇబ్రహీం ఖాన్ గారు సంయుక్త కార్యదర్శిగాను, సంబొ వెంకటేశంగారు కోశాధికారిగాను, గుడివాడ ఎల్లయ్య, డి. కొమ్మాలు, సయ్యద్ అబ్దుల్ ఖాదర్, యం. నరసింహులు, షేక్ యాకూబ్ మరియు నిసార్ మస్తాన్ గార్లు సభ్యులుగా కోబడినారు.

5 సం॥లో ఆహారకొరత తీరాలంటే పులిచింతల నిర్మించాలి

తెన్నేటి విశ్వనాథంగారి అభిప్రాయం

పెద్ద ప్రాజెక్టులయితే శంకుస్థాపనతో ఆగుతాయి

మదరాసు, అక్టోబరు 28: "కృష్ణానది నీరు అందరికీ సమానముగ సద్వినియోగము కావలెన్న శిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టులు ఎంత అవసరమో స్వల్ప కాలంలో స్వల్ప వ్యయంతో అధిక ఆహారోత్పత్తికి తోడ్పడే పులిచింతల ప్రాజెక్టు అతి ముఖ్యం" అని అసెంబ్లీలో ప్రతిపక్షనాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇవ్వాళ నదీలోయ ప్రాజెక్టులు గురించి మా ప్రతినిధితో చెప్పారు.

"పంచవర్ష ప్రణాళిక అంటే అయిదేళ్లలో నిర్మాణము పూర్తి అయ్యే ప్రాజక్టులా లేక అయిదేళ్లలో మన రాష్ట్రంలోవున్న ఆహారకొరత తీర్చే విషయమా లేక ఏదోమంచి పెద్ద ప్రాజక్టులకు శంకుస్థాపన చేయటంతో తృప్తిపడటమా అనే విషయాన్ని గుర్తించాలనికూడ శ్రీ విశ్వనాథం గారు అన్నారు.

"ఆహారోత్పత్తి వెంటనే అధికం కావాలంటే పెద్దస్కీములకు భంగం లేకుండా పులిచింతలదగ్గర ఆనకట్ట కట్టుట అవసరమనికూడ శ్రీ విశ్వనాథంగారు చెప్పారు.

శ్రీ విశ్వనాథంగారు మా ప్రతినిధితో కృష్ణాప్రాజక్టులు గురించి మాట్లాడుతూ ఇంకా ఇల్లాఅన్నారు: "కృష్ణానదిమీద మంచివి ఆకేశం వున్నాయి. ఒక్కచోట ఎక్కడో ఒక ప్రాజక్టుకట్టి దేశమునంతా బాగు చేస్తామంటే కుదిరేది కాదు. నీటిమట్టములనుబట్టి, భూమిమట్టములనుబట్టి, కాల్వలను మళ్ళించుటకు వుండే వీళ్ళనుబట్టి వీలున్నచోట్ల ప్రాజక్టులను నిర్మించవలసివుంది. కృష్ణానది పొడుగు 8 వందలమైళ్లువుంది. కృష్ణ నీరు హైదరాబాద్ మైసూర్, బొంబాయి ఆంధ్రరాష్ట్రములకు చెందవలసివుంది. ఆంధ్రప్రాంతం మదరాసు రాష్ట్రములో భాగము అవటంవల్ల ఈ విషయములో మదరాసు ప్రభుత్వమే బాధ్యత వహించి వ్యవహరించుచున్నది. ఇంతవరకు వాడకములోవున్న నీరు గాక ఆనకట్టబూదనుండి పారేవెయ్యి మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని ఈ చాలుగు రాష్ట్రములు పంచుకోవలసివుంది.

ఇందులో హైదరాబాద్‌కు 280 టి. యం. సి. నీళ్ళు, ఆంధ్రకు 470 టి. యం. సి వస్తాయని 1951 సంవత్సరంలో ఈ రాష్ట్రముల సమావేశములో నిర్ణయించబడింది. హైదరాబాద్ ప్రభుత్వంవారు అప్పర్ కృష్ణా, భీమా లోయర్ కృష్ణా అనగా నందికొండ ప్రాజక్టులను గురించి పరిశీలన జరిపించి పైన ఉదాహరించిన పంపిణీ ప్రకారము వారు అప్పర్ కృష్ణా క్రింద 100 టి. యం. సి. భీమా ప్రాజక్టు క్రింద 45 టి. యం. సి. లోయర్ కృష్ణా ప్రాజక్టుక్రింద 160 టి. యం. సి. ప్రమాణము గల నీటిని వినియోగపరచుకొనుటకు ప్లానులు ఎస్టిమేట్లు తయారు చేసుకొని వున్నారు. మనవంతు వచ్చిన 470 టి. యం. సి. అడుగుల నీటిని ఎక్కడెక్కడవినియోగించుకోవచ్చునో మనము ఆలోచించుకోవలసి వుంది. మూడు స్థలములలో వినియోగించుకొనుటకు అవకాశం కనిపించుచున్నది. అది సిద్ధేశ్వరం నందికొండ పులిచింతల ఈ మూడు స్థలములకు మనము సరిగా నీరు పంపకము చేసుకొనేందుకు సిద్ధేశ్వరమునుండి ఎన్ని లక్షల ఎకరాలు సాగుచేయవచ్చునో పరిశీలించి కడప కర్నూలు జిల్లాలకు ఉపయోగించేందుకు ఎంత ప్రమాణంలో శిద్ధేశ్వరంవద్ద రిజర్వాయరుకట్టాలో ఆలోచించాలి. అదే విధముగ హైదరాబాద్ ప్రభుత్వంతో కలిసి నందికొండవద్ద రిజర్వాయరు కట్టాలి. మిగిలింది పులిచింతల. ఎంతనీరు ఆపగలిగితే అంతనీటిని ఇక్కడ ఆపుకోవచ్చును. రిజర్వాయర్ల నిర్మాణము విషయంలో ఆలోచన ఎవరికైనా ఈ విధముగ వెడుతుంది. అయితే పెద్దపెద్ద రిజర్వాయర్లను కట్టడము సాధ్యం కాదు. అందుచేత ఒక దానిక్రింద ఒకటి వచ్చేటట్టు గోలుసుగ చాల రిజర్వాయర్లు కట్టి ఎడల నీరు విరివిగ ఉపయోగించుకొనేందుకు అవకాశములు ఎక్కువగ వుంటాయి. అది నిర్వివాదాంశం. ఈ ప్రాజక్టులు గురించి చాలకాలముగ ప్రతివారు ఆలోచిస్తూ వున్నారు. కృష్ణా-పెన్నారు అనగా దక్షిణ ఆర్కాటుకు నీరుతీసుకొని పోయే ప్రాజక్టుకు మొదట 1908లో సంకల్పం చేశారు. అయితే 80% సమాజమైన మురుగు వస్తులు లేని ప్రాంతానికి ఈ స్కీము వెడుతుందని ఆ కారణముచేత మానివేశారు. తిరిగి 1927లో మరొకసారి ఆలోచించారు గాని అదే కారణమునమీద అప్పుడూ ఆపివేశారు. 1948లో తిరిగి కాంగ్రెసు ప్రభుత్వం దానిని పైకి లేవదీసి శాసనసభలో తమకున్న సంఖ్యాబలముతో బట్టి దానిని అమలుపెట్టటానికి సంగాయించారు.

అందులోని నష్టము రానురాను అందరికీ తెలిసిపోయింది. దీనికి 75% నీరు దక్షిణ ప్రాంతాలకు పోతుంది. ఆంధ్రరాష్ట్రము ఏర్పాటు అయ్యేరోజుల్లో ఆంధ్రప్రాంతంలో సమాజము రుగుసవసతి వున్నచోటకు లాభించని ఈ పని ద్వారా రాష్ట్రవిభజనలో హెచ్చు ఆటంకములు కలుగుతుంది. రాయలసీమకు లాభమని చెప్పటమేగాని ఇదివరకు సాగు అయ్యేభూమినుండి మునిగిపోయే భూమిని తీసివేయగ 2 లక్షల యకరాలకు లాభిస్తుందేమో. లెక్కల కోసం ఏమి అన్నా నీరు కడప, కర్నూలు, నెల్లూరు ప్రాంతాలకు మాత్రమే సరిపోతుంది. అందుచేత చంగల్పట్, దక్షిణ ఆర్కాటులకు నీటి సప్లయి ఇచ్చేదైతే ఖర్చు యావత్తు దగ్గరదగ్గరకు 60 లేక 70 కోట్లు దండుగయే. నిర్మాణస్థలమునకు పామాములు తీసుకొనివెళ్లే కష్టము, ఆ నీరు ఆవిరి అయిపోయేనష్టము మొదలుగాగల నష్టములు ఎన్నోవున్నాయని నెమ్మదిమీద ప్రజలు గ్రహించారు. ఈ విషయమై ఖోస్లాకమిటీ రిపోర్టు ఇచ్చిన సంగతి యీమధ్యనందికి కూడ తెలుసును. అయితే అక్కడ వ్యాయంగ చేయవలసిన పని కడప, కర్నూలు, నెల్లూరుకు సరిపోయే రిజర్వాయరు కట్టి తీరాలి.

లోయర్ కృష్ణా నందికొండ ప్రాజక్టు

నందికొండ దగ్గర హైదరాబాద్ ప్రభుత్వంవారు "మదరాసు ప్రభుత్వం ఈ విషయంలో కలుపుగోలుతనంతో ప్రవర్తించక విరస భావాన్ని చూపటం వల్ల ఈ స్కీము ఒక హైదరాబాద్ రాష్ట్రానికి ఉపయోగపడేట్లే ఏర్పాట్లు చేసుకోవలసి వచ్చింది." అని అన్నారు. నందికొండను నిండుగ కట్టిన మదరాసు వైపు పశ్చిమ గోదావరి వరకు కూడ ఇక్కడి నుంచి నీరు తీసుకొని వెళ్లవచ్చును. నీటిని పోమశిల వరకు తీసుకొని వెళ్లవచ్చును. మొత్తము 40 లక్షల యకరాలను సాగులోనికి తీసుకొని రావచ్చును. అయితే మదరాసు వారి నుండి మాటలేక పోవటం వల్ల హైదరాబాద్ వారు తమ వంతు వచ్చిన 280 టి. యం. సి అడుగులలో 160 యూనిట్లను నందికొండ దగ్గర వినియోగించి 325 అడుగుల ఎత్తు 97 వేల మిలియన్ క్యూబిక్ అడుగుల ప్రమాణం గల రిజర్వాయరును కట్టుకొనేందుకు ఏర్పాటు చేసుకున్నారు. అయితే కట్టడము దగ్గర నుండి తీసుకొనే కాల్వ 250 అడుగుల ఎత్తుగవుంటుంది. 250 అడుగులపైన వున్న నీరుమాత్రము వారి ప్రాజక్టుల క్రింది కాల్వలకు మళ్ళుతుంది. మిగిలేనీరును విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేసుకొనుటకు ఏర్పాటు చేసుకున్నారు. అందువలన 1,68,000 కిలోవాట్లు విద్యుచ్ఛక్తి వుత్పత్తి అవుతుందని అంచనా. ఈ స్కీము క్రింద 18 గ్రామాలు మునిగిపోతాయి. అందు రెండు మదరాసు ప్రాంతంలోనివి. దీనిక్రింద హైదరాబాద్ వైపు 9,87,000 యకరాలు, మదరాసు రాష్ట్రం నందిగామ తాలూకాలో 2,93,000 ల యకరాలు సాగు అవుతుందని వారిఅంచనా, ఇందుకు వారికి మదరాసు ప్రభుత్వమునకు ఇచ్చిపుచ్చుకొనే ఏర్పాటు జరుగవలసివుంది. ఈ ప్రాజక్టు నిర్మాణమునకు రు. 49 కోట్లు ఖర్చు అంచనా వేయబడింది. ఆనకట్ట నిర్మాణమునకు మాత్రం 22 కోట్లు అవుతుంది. వారి లెక్క ప్రకారము 9 ఏళ్లకు ఆనకట్ట నిర్మాణము మరొక మూడేళ్ళకు కాల్వల నిర్మాణము పూర్తిఅవుతుంది. నిర్మాణం ప్రారంభమైన 7 సంవత్సరముల నుంచి సాగు ప్రారంభమౌతుంది. 15 సంవత్సరాలయ్యేటప్పటికి 8,95,000 ల యకరాలు సాగులోకి వస్తాయి. మదరాసు ప్రభుత్వం కూడ కలిసివెయడల రిజర్వాయరు ప్రమాణం పెంచవలసివస్తుంది. 150 టి. యం. సి. అడుగులనుండి 200 టి. యం. సి. అడుగులవరకు వినియోగించుకొనుటకు అక్కడ ఏర్పాటు చేసుకోవచ్చును.

పులిచింతల ఆవశ్యకత

మదరాసు, హైదరాబాద్ ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి వచ్చి నందికొండ స్కీమును ఆరంభిస్తే పులిచింతల రిజర్వాయరు ప్రమాణమును తగ్గించవచ్చును.

ఆహారోత్పత్తిని వెంటనే అధికము చేసుకోవాలంటే పెద్ద స్కీములకు భంగం లేకుండా పులిచింతల దగ్గరి ఆనకట్టకట్టుట చాల అవసరం. మనకు సిద్ధేశ్వరం, నందికొండలవల్ల మిగిలిన ఉపయోగములన్నీ వస్తాయని తోచినట్లయితే, ప

ప్రకటన

కర్నూల్ జిల్లా, డోన్ తాలూకా ప్యాపలి పంచాయితి బోర్డువారి టెండరు నోటీసు.

గ్రామములో మెయిన్ రోడ్డుకు పెటల్ గ్రావెల్ వేసి రోలింగు చేయుటకుగాను రు. 2,500-0-0 లకు ఒక ఎస్టిమేటును తయారు చేయించబడినది. గాన ఎస్టిమేటు ప్రకారము పని చేయించువారు, యీ ఆఫీసులో రు. 125-0-0 లు డిపాజిట్టు చేసి రశీదుతో ప్రసిడెంటుగారికి 8-11-1952 తారీఖు సాయంత్రము 4 గంటలవరకు సీలు టెండర్లు సంపుకోవలయును. టెండరు వెంట డిపాజిట్టు చేసిన రశీదు పంపనిదే నిరాకరించబడును. మిగతా వివరములు యీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

9-11-1952 తేదీన, వచ్చిన టెండర్లు ప్రసిడెంటుగారిచే తెలువబడి పరిచ్ఛేదింపబడును.

పి. బి. తిరమల నాయుడు,
27-10-52. ప్రసిడెంటు,
పంచాతి బోర్డు, ప్యాపలి.

దక్షిణ రైల్వే నోటీసు

1953 కాలెండరు సంవత్సరములో బెజవాడ కృష్ణా బ్రిడ్జిపై నున్న కొలి బాలుమీద టోల్సు వసూలు చేసుకొనుటకు మద్రాసు 3, దక్షిణ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసులో 1952-వ సం॥ డిసెంబరు 2-వ తేది మంగళవారం మధ్యాహ్నం 12 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును.

సెట్టు 1-కి రు. 10/-లు చెల్లించి మద్రాసు 3, దక్షిణ రైల్వే, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఆఫీసునుండి కంట్రాక్టు షరతులు గల నోటీసు, టెండరు ఫారములు పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
22-10-1952. మద్రాసు-3.

కారు స్వంతదార్లకు, డ్రైవరు ప్రత్యేక వసతులు కలిగించుటకై మోటారు నడుపుటకు, రోడ్డువైపు రిపేర్లు చేసికొనుటకు, 25 విద్యార్థులకు శిక్షణ గరుపబడును. వివరములకు: ప్రిన్సిపాల్, శ్రీరామ్ మోటారు స్కూలు, 80, జనరల్ ప్యాటర్సన్ రోడ్డు, మౌంటు రోడ్డు, మద్రాసు - 2.

మురళి క్రాసువర్డ్సు పోటీ నెం 25
పేరు అన్నరు
1 1 2 2 1 1 1 1 2 1 1 1 1
మురళి క్రాసువర్డ్సు
పలమనేరు. చిత్తూరు (జిల్లా)

దక్షిణ రైల్వే టెండరు నోటీసు

దిగువ వివరించిన దక్షిణ ఇండియా రైల్వే ఇంజనీరింగు జిల్లాలకు లేకు, గట్టి అడవి కొయ్య తుంటలు (Scant lings) పలకలు, రీపర్లు సప్లయి చేయుటకు 1952 సం॥ నవంబరు 18-వ తేది మంగళవారం మధ్యాహ్నం 12 గంటలవరకు మద్రాసు-3, దక్షిణ రైల్వే, చీఫ్ ఇంజనీరుగారిచే సీలు వేసిన టెండర్లు దాఖలు చేసికొనబడును.

లోట్ 1. రాయపురం, గుత్తి, విల్లుపురం జిల్లాలు, పాకాల సబ్ డివిజను.
,, 2. బెజవాడ, గోదావరిజిల్లాలు, గుంటూరు సబ్ డివిజను.
,, 3. సేలం, కన్నూరు జిల్లాలు.
,, 4. తిరుచిరాపల్లి, తంజావూరు, మధురై, తిరునల్వేలి జిల్లాలు.
,, 5. బెంగుళూరు సిటి, మైసూరు జిల్లాలు, గుంతకల్లు సబ్ డివిజన్.
,, 6. హుబ్లి, మార్మగోవా, బెల్గాం జిల్లాలు, బళ్లారి సబ్ డివిజను.

టెండర్లు నిర్ణీత ఫారములో నుండవలెను. సదరు ఫారములు, ఖరీదుక్రింద రు. 10/- లు (పది రూపాయలు మాత్రమే) మద్రాసు-3. దక్షిణ రైల్వే ఫైనాన్షియల్ అడ్వైజరు, మరియు చీఫ్ అకౌంట్సు ఆఫీసరుగారికి చెల్లించి, సదరు రసీదును చూపి, చీఫ్ ఇంజనీరు వారివద్ద పొంపవచ్చును, ఏ సందర్భములలో గాని టెండరు ఫారముల ఖరీదు వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 14-11-1952 తేది శుక్రవారము మధ్యాహ్నము 3 గంటలవరకు జారీ చేయబడును.

మద్రాసు 3. దక్షిణరైల్వే ఫైనాన్షియల్ అడ్వైజర్ మరియు చీఫ్ అకౌంట్సు ఆఫీసరుగారికి ముందుగా [illegible] సొమ్ము రు. 1,000/- లు (వెయ్యి రూపాయలు) చెల్లించి, సదరు రశీదును టెండరుకు [illegible] సంపి టెండరుదారులు తమ టెండర్లలో రాబడి పన్ను చెల్లించడానికి [illegible] సర్టిఫికేటును [illegible] పంపవలె పేరు [illegible] ఏ టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ ఇంజనీరుగారికి లేదు.

సార్ స్వతంత్ర మండలంగా ఉండాలి

ఫ్రాన్స్, జర్మనీలు సమబలంతో ఉండేందుకు అవసరమట

పారీస్ (ఉత్తరఫ్రాన్స్), అక్టో 27: ఫ్రాన్స్, జర్మనీల బలాబలాలు సమతూకంలో ఉండాలంటే సార్ మండలం స్వతంత్ర ప్రాంతంగా ఉండటం అవసరమని ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్ నేడిక్కడ ప్రకటించారు. ఇండోచైనా, ఉత్తరాఫ్రికాల రక్షణ భారాన్ని ఫ్రాన్సు వహిస్తున్నదికనుక యూరప్ రక్షణార్థులను ఉభయ దేశాలూ న్యాయంగా పంచుకోవాలని కూడా ఆయన సూచించారు.

యూరప్ రక్షణవ్యవస్థవల్ల జర్మనీ తిరిగి పశ్చిమరాజ్యాలమీద పగతీర్చుకునే అవకాశం ఉండదని ఆయన అన్నారు.

రబ్బరు గరిష్ఠధర హెచ్చింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 27: భారత ప్రభుత్వం ముడిరబ్బరు ధరను 100 పౌన్లకు 10 రూపాయిలను హెచ్చిస్తూ నేడు ప్రకటన చేసింది. కొచిన్‌లో రవాణారేటు చేరకుండా 100 పౌన్లకు డిరబ్బరు విలువ 128 రూపాయలనుంచి 138 కి పెంచబడ్డది.

రేడియో

శుక్రవారం, అక్టోబర్ 31

విజయవాడ

ఉ. 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసువలె 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 2 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 మారుటూరు వెంకటరత్నం: నాదస్వరం 6-15 సంగీత శిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఆత్మార్పణము నాటిక (రచన: కొండిన్య 7-45 ఆకాశవాణి విజ్ఞానపరిషత్తు (చర్చ) 8 గౌరీ పూజ (హరికథ) 9 ఆంగ్లమున వా॥ 9-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా. 7-30 రాజలక్ష్మి నరసింహన్ 8 ఆంగ్లమున వార్తలు.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళామండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2-10 మదరాసు (బి) వలె; 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు (తమిళం); 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం); 4 పాశ్చాత్య సంగీతం (రి);

సా॥ 5-30 ఆర్. కల్పకం గాత్రం; 5-15 ఎస్. రాజమ్మాళి వయొలిన్; 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 తిరువడి వి. సి. రామచంద్రన్ (గాత్రం); 7-0 నాటక మేడై పొట్టుగళ్; 7-15 తమిళమున వా॥ 7-30 గానమంజరి (రి); 7-45 జంత్రపమ్మేళనము; 8-0 తుమ్రీ: దాద్రా (రి); 8-15 ఎస్. బాలచందర్ వీణ; 9-0 ఆంగ్లమున వా॥ 9-15 క్రికెట్ (ఆంగ్ల ప్రసంగం); 9-30 మదరాసు (బి) వలె;

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగున వార్తలు; 7-15 సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం (రి) 7-30 మద్రాసు (ఎ) వలె;

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; దుర్యోధనుడు, అర్జునుడు శ్రీకృష్ణుని సహాయముకోరుట (నాటికం) 1-0 గీతమాలిక; 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి); 1-50 తెలుగున వా॥ 2-0 వయొలిన్ నిలయవిద్యాంసులు; 2-15 ఉన్నతిపాఠశాలా విద్యార్థులకు; 2-45 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు 4-30 మద్రాసు (ఎ) వలె 6-20 వాద్యసంగీతం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7 తెలుగున వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హుక్కుగళ రక్షణై (కన్నడప్రసంగం) 7-45 మద్రాసు (ఎ) వలె 9-30 శ్రోతలు కోరిన పాటలు (రి) 10 ఆర్. ఎస్. రామకృష్ణన్: వయొలిన్.

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 టి. సులోచన: వీణ, 7-45 ఖయాల్ లలిత్ యశోదాబాయ్ 8 ఆంగ్లమున వార్తలు 8-15 ఘజలే జైనుల్ అబేడిన్ 8-30 గీత్ (రి) 8-40 ఖయాల్ ఖాన్‌పురి: యశోదాబాయ్ 9 ఉర్దూలో వార్తలు.

మ॥ 12-30 తుమ్రీ దాద్రా (రి), 12-50 మహారాష్ట్రమున వార్తలు 1 హేమంతకుమార్ (రి) 1-10 గానసుధ (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 పద్యతోరణం (రి) 1-50 తెలుగున వార్తలు.

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7 తెలుగున వార్తలు 7-15 ఘజలే జైనుల్ అబేడిన్ 7-25 ఖయాల్: యశోదాబాయ్: 7-45 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8-15 విశ్వవిద్యాలయాల కార్యక్రమం. (ఆంగ్లం) 8-30 మీరు కోరిన పాటలు (రి) 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వా॥ 9-30 ప్రతిక్రియ: నాటిక: రచన: జి. వి. కృష్ణరావు 10 యెంకి పాటలు.

క్రీడారంగం:

నేషనల్ టేబుల్ టెన్నిస్ పోటీలలో బెంగాల్, బొంబైల గెలుపు

నేషనల్ ఛాంపియన్ తిరువెంగడం ఓటమి

ఇందూర్, అక్టోబర్ 28: ఈవేళ ఇక్కడ పూర్తి అయిన అంతర్ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలలో పురుషుల ఛాంపియన్ షిప్ ట్రోఫీని బెంగాల్ రాష్ట్రమూ, స్త్రీల ఛాంపియన్ షిప్పును బొంబాయి రాష్ట్రమూ గెలుచుకున్నవి. ఈవేళ రాష్ట్ర జట్టులపోటీలలో ఇగ్లీడియా నంబర్ వన్‌గా ఉన్నటి తిరువెంగడం (మద్రాసు) బొంబాయి ప్రతినిధి యతీస్ వ్యాస్ చేతిలో ఓడిపోవటం ఆశ్చర్యకరమైన సంఘటన.

కిందటి సం॥ కూడా పురుషుల ఛాంపియన్ షిప్ - బార్నా - టెలాక్ ట్రోఫీ - బెంగాలే సంపాదించింది. రాతమవతో కలుపుకుని బెంగాల్ ఈ ట్రోఫీని గెలవటం ఇదివాలుగోసారి. స్త్రీల ఛాంపియన్‌షిప్ జయలక్ష్మీకప్-ను బొంబాయి గెలవటమన్నది. ఇది వరసగా ఏడవసారి. నిన్నటి పోటీలలో స్త్రీల నేషనల్ ఛాంపియన్ మిస్ సయీద్ సుల్తానా (హైదరాబాద్) మిసెస్ నాసిక్‌వాలా చేతిలో ఓడిపోవటం కూడా ఆశ్చర్యకరమయిన సంఘటనే.

నేటి పురుషుల పోటీలలో బెంగాల్ బొంబాయిని 8 పోటీలతేడాతో నూర్-3 మైసూరునూ (5-2), ఢిల్లీని (5-2) ఓడించింది. బొంబాయి మద్రాసును 4 పోటీలతేడాతో ఓడించింది (5-1).

స్త్రీల ఛాంపియన్‌షిప్‌లో హైదరాబాదుకు 2 వ స్థానం

స్త్రీల పోటీలలో హైదరాబాద్, మద్రాసు, సింహళాలు రెండవ మూడవ, నాలుగవస్థానాలను సంపాదించినవి.

అన్నిరాష్ట్రాలూ ఒక్కొక్కటే మిగిలిన 9 రాష్ట్రాలతో పోటీ చేసింది. వివిధరాష్ట్రాలు గెలిచిన పోటీలసంఖ్యనూ, బ్రాకెట్లలో గెలిచిన ఓడినఆటల సంఖ్యనూ ఈ క్రింద వివరిస్తున్నాము:

బొంబాయి 9 (27-2), హైదరాబాద్ 8 (26-5), మద్రాసు 7 (22-6), సింహళం 6 (18-16), హోల్కార్ 5 (19-10), ఢిల్లీ 4 (12-17), బెంగాల్ 3 (13-20), మైసూరు 3 (12-20), మధ్యప్రదేశ్ 1 (5-25), గుజరాత్ 0 (4-27).

బొంబాయి ఓడిన రెండుఆటలనూ హైదరాబాద్ చేతిలోనే ఓడిపోయింది. రేపటినుంచీ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు (వ్యక్తిగతంగా) జరుగుతవి.

నేషనల్ ఫుట్‌బాల్

బెంగుళూరు, అక్టోబరు 28: నేడు ఇక్కడ సంతోష్‌ట్రాఫీ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో హైదరాబాద్ జట్టు అస్సామునూ (5-0), మద్రాసు జట్టు ఉత్తర ప్రదేశ్‌నీ (2-0) ఓడించినవి.

హైదరాబాద్ ఆటగాళ్లలో నిజాం కాలేజీ విద్యార్థి బద్రుద్దీన్ మూడు గోలులు చేయటం ఈ వేళ విశేషాలలో ఒకటి. ఈ తదిన పోటీలలో 'హ్యాట్ ట్రిక్' చేయటానికి ఇదే మొదటి సారి.

మద్రాసు కాలేజీల టూర్నమెంట్లు

మద్రాసు, అక్టోబర్ 29: నేడిక్కడ జరిగిన కాలేజీల ఆటల పోటీల ఫలితాలు ఈ విధంగా ఉన్నవి:

ఫుట్‌బాల్:- సెమి ఫైనల్సులో లా కాలేజి, పెటరివరీ కాలేజీలు డ్రా (2-2) చేసినవి. రేపు తిరిగి ఆట జరుగుతుంది. క్వార్టర్ ఫైనల్సులో లయోలా కాలేజి క్రిస్టియన్ కాలేజిని ఓడించి (1-0) 2 వ సెమి ఫైనల్సుకు వచ్చింది. ఇంగులో లయోలా, పచ్చయ్యప్పా కాలేజీలు పోటీ చేస్తవి.

ఇండియాకు కామన్వెల్తు క్రికెట్ జట్టు

కలకత్తా, అక్టోబర్ 28: 1953 లో కామన్వెల్తు క్రికెట్ జట్టు ఒకటి ఇండియాలో పర్యటన జరుపుతుందని ఇండియా క్రికెట్ కంట్రోలుబోర్డు అధ్యక్షుడు జె. సి. ముఖర్జీ నేడు ప్రకటించారు.

ఒలింపిక్ పోటీలలో జాతీయస్పర్ధలు

జట్ల ఆటల నిషేధాలోచన

ఒలింపిక్ పోటీలలో జాతీయ స్పర్ధలు బయలు దేరటానికి అవకాశం లేకుండా చేసే నిమిత్తం జట్లు జట్లుగా ఉండవలసిన ఆటలను పోటీలనుంచి తొలగించాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి కార్యవర్గం సభ్యుడు కర్నల్ బరో (డచ్ ప్రతినిధి) ప్రతిపాదించాడు.

"జట్టు ఆటలను లేకుండా చేసే ఒలింపిక్ పోటీలలో జాతీయాభిమానాలు విజృంభించకుండాఉంటవి. ప్రస్తుత కాలంలో అత్యంత ప్రమాదకర ధోరణి ఆయన జాతీయవాదం హెల్సింకీ ఒలింపిక్ పోటీలలో తలఎత్తింది. ఒలింపిక్ పోటీలు క్రీడా విశేషాలకూ, శాంతికీ ఉత్సవంగా ఉండాలంటే జాతీయ స్పర్ధలకూ, అభిమానాలకూ తావివ్వకూడదు." అని ఆయన వివరించారు.

ఒలింపిక్ కమిటీ ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క ప్రతినిధికన్నా మరీ పెద్దదయితే తప్ప-ఉండరాదని కూడా ఒక ప్రతిపాదన చేయబడ్డది.

వెయ్యిమీటర్ల పరుగుకు కొత్త ప్రపంచరికార్డు

వియాన్నా, అక్టోబరు 28: జెకోస్లవేకియా వ్యాయామ నిపుణుడు స్టానిస్లావ్ యాంక్విర్ట్ కిందటి ఆదివారం వెయ్యి మీటర్ల దూరాన్ని (4 ఫర్లాంగుల 217 గజాల 1 అడుగు) 2 నిమిషాల 21.1 సెకండ్లలో పరుగెత్తి కొత్త ప్రపంచ రికార్డును స్థాపించాడని ప్రాగ్ రేడియో నేడు ప్రకటించింది. ఈదూరానికి పాత రికార్డును స్వీడన్ ప్రతినిధి గోనర్డ్ బెర్గ్ స్థాపించాడు.

ఒలింపిక్ పరుగు పందెగాడు జాటోపెక్ మూడు కొత్త రికార్డులను స్థాపించినది కూడా గత ఆదివారం నాడే. (వివరాలు నిన్నటి పత్రికలో)

మద్రాసు క్లబ్బుల చదరంగం

మద్రాసు అక్టోబర్ 27: మద్రాసు నగరపు క్లబ్బుల చతురంగం పోటీ నవంబర్ 25 నుంచీ మద్రాసు చతురంగం ఎసోసియేషన్ (వి. పి. హాల్) ఆవ్వర్యాన జరుగుతవి. ఆటగాళ్లలో జతలను ఎసోసియేషన్ నిర్ణయిస్తుంది. ఒక్కొక్క జత ఒక్కొక్క ఆటను ఆడతారు. ఏ టీముకు ఎక్కువ పాయింట్లు వస్తే వారు గెలిచినట్లు. నవంబర్ 15 లోపల, 3 రూపాయల రుసుముతోపాటు దరఖాస్తులను పంపాలి.

కర్నూలుజిల్లా పోలీస్ ఆటల పోటీలు

కర్నూలు, అక్టోబర్ 27: కర్నూలుజిల్లా పోలీసు ఆటల పోటీలు మొన్నటిదినం జిల్లా కలెక్టర్ పి. వి. మాధవరావుగారి అధ్యక్షతన జరిగినవి. ఎంతో మంది ప్రజలు పోటీలను సందర్శించారు. కలెక్టరుగారు గెలిచినవారికి బహుమతులను పంచిపెట్టారు.

ఫలితాలు:—

100 మీటర్ల పరుగు: రిజర్వు 561 నంబర్ కాన్‌స్టేబుల్. ఒ. పిచ్చన్న (12 సెకండ్లు); తాలూకా జట్టు—564 నం. జేనిడ్ (13 సె) 1600 మీటర్ల పరుగు (అందరికి)-1) డి. శామ్యూల్ (కోల్స్ మెమోరియల్ హైస్కూల్) (2) సి. ఎం. సులాం మహమ్మద్ (గాంధి మెమోరియల్ హైస్కూల్, నందికొట్కూరు) (3) ఎన్. నారాయణ (కర్నూలు మునిసిపల్ హైస్కూలు).

1400 మీటర్లు ఆబ్జ్‌స్టకిల్ రేస్—నం 1236 ప్రభుదాస్ (కర్నూల్ బాక్ విక్టోరియా క్రాస్ రేస్ (ఆఫీసుఉద్యోగులకు) (1) జాక్ శామ్యూల్ (2) పుల్లన్న (3) వెంకటస్వామి.

నూసెరాచిన గడమీద పిల్లో ఫైట్-(1) నంబర్ 1271 వెంకటేశ్వర్లు (2) నం. 1012 గోపాల్.

ఇన్ క్వెస్టర్లు, సార్డంట్ల హాండికాప్ రేస్- (1) జాక్ అనంతం, నంద్యాల ఎస్. ఐ. (2) ఓబయ్య, కర్నూలు ఎస్. ఐ.

3 వేలమీటర్ల క్రాస్‌కంట్రీరేస్: రిజర్వు 1150 నంబర్ శిఖామణి (మొదటిప్లెటూన్-22 ని. 45 సె.); తాలూకా 16 నంబర్ బాలచెన్నయ్య (కర్నూలు సర్కిల్ 27 ని. 52 సె.) బోట్ రేస్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ ప్లెటూన్.

జింఖానా పోటీ (1) మిసెస్ బెండి కర్ అండ్ పార్ట్‌నర్ (2) మిసెస్ హార్టిగన్ అండ్ పార్ట్‌నర్.

బాలికల మ్యూజికల్ చైర్స్ పోటీ-(1) రాజకుమారీదేవి (2) రాజేశ్వరీదేవి.

400 మీటార్లరిలే:-రిజర్వు-మొదటి ప్లెటూన్; తాలూకా-కర్నూలు సర్కిల్. ఫైర్ సర్వీసెస్ ప్రదర్శనలు-కర్నూల్ సెక్షన్.

(బ్రోపీలు:-రివాల్వర్ షూటింగ్-డబ్లియు. హార్టిగన్, ఎస్. ఎం. ఎ. ఆర్; రివాల్వర్ షూటింగ్ (ఐస్ ఐ, సార్జంట్లకు) సార్జంట్ రామచంద్రరావు; టీమ్ షూటింగ-రజర్వు హెడ్ క్వార్టర్స్ ప్లెటూన్, తాలూకా ఫోర్స్ సర్కిల్; డ్రిల్ పోటీ-రిజర్వు హెడ్ క్వార్టర్ ప్లెటూన, తాలూకా సంధ్యాన్ సర్కిల్; రిజర్వ్ చాంపియన్ షిప్ షీల్డు-మూడవ ప్లెటూన్, తాలూకా చాంపియన్ షిప్ షీల్డు-నందికొట్కూర్ సబ్ డివిజన్.

మారుపేషాలు-(1) బిచ్చగాడు (పోలీసు కాన్‌స్టేబుల్ (2) టెలిగ్రాఫ్ ఫ్యూన్. (డి. ఐ. బి. ఇన్స్‌పెక్టర్ ఎ. ఎస్-రామమూర్తి) (స్వ. వి.)

లెజిసేచర్ కృషిక్‌లోక్ పార్టీ మీటింగ్

మదరాసు, అక్టో 28: ప్రభుత్వం వారి పన్నుల ప్రతిపాదనలనుగురించి, ఇతరముఖ్య సమస్యలనుగురించి పరిశీలించుటకు [illegible] లెజిస్లేచర్ కృషిక్ [illegible] నవంబరు 4 తేదీన 49 రా[illegible] రోడ్ లోని పార్టీ కా[illegible] రుగుతుంది.

ఇండస్ట్రియల్ ట్రయినింగ్ సర్టిఫికెట్లు

శ్రీ గిరిగారి హామీ

మదరాసు, అక్టో 29: ఇండస్ట్రియల్ ట్రయినింగ్ సర్టిఫికేట్లను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రికగ్నైజు చేసేటట్లు కృషి చేయగలమని యూనియన్ కార్మికమంత్రి శ్రీ గిరిగారు హామీ ఇచ్చారు.

శ్రీ గిరిగారు నిన్నసాయంత్రం ఇండస్ట్రియల్ సెంటర్లలో శిక్షణ పొందేవారికి ఉపన్యసిస్తూ ఉద్యోగ నిర్ణయకేంద్రాలు గురించి పరిశీలించుటకు నియమించబడిన శ్రీ శివరావు కమిటీ ఈ విషయమైకూడా పరిశీలించగలదని అన్నారు.

తెనుగు వచన వాఙ్మయ వికాసం

నిడదవోలు వెంకట్రావుగారి ప్రసంగం

మద్రాసు, అక్టోబరు 27: భాషాసేవకసమితి యాజమాన్యాన నిన్నసాయంకాలం తిరువల్లిక్కేణి టి. కె. కె. ఎన్. ఎన్. వైశ్యాచారిటీస్ హాలులో సాహిత్యగోష్ఠి జరిగింది. మద్రాసు యూనివర్సిటీ తెనుగు పరిశోధనశాఖాధ్యక్షులు శ్రీ నిడదవోలు వెంకటరావుగారు తెనుగు సారస్వతంలో గద్య పరిణామం" అనే విషయాన్ని గురించి ముచ్చటించారు.

శ్రీ తిమ్మావజ్ఝులకోదండరామయ్యగారు సభికులకు స్వాగతం చెబుతూ, శ్రీ వెంకటరావుగారికి ఆంధ్ర సాహిత్యంతలామలకమని, తెనుగుభాషలో ఏయేమూల ఏమున్నదో చెప్పగల ధారణాశక్తిగల పరిశోధకులని, ఉదాహరణ వాఙ్మయంలో ప్రత్యేక కృషి చేశారని అన్నారు.

పిదప శ్రీ వెంకటరావుగారు ప్రసంగిస్తూ, తెనుగు సారస్వతం పుట్టుకను సంక్రమంగా తెలిపి, తెనుగులో 6వ శతాబ్దినుంచి గద్యం కనిపిస్తున్నదని క్రింద విధంగా వివరిస్తూ ఇలా అన్నారు:—

"మొదట్లో గద్యనుకూడా పద్యంలాగే మాత్రాగణబద్ధంగా వ్రాసేవారు. గద్యం మూడు విధాలు. వృత్తగంధి, చూర్ణిక, ఉత్కలిక, వృత్తగంధి పద్య భాగాలుగలది, చూర్ణిక దీర్ఘ సమాసాలులేనిది. ఉత్కలిక దీర్ఘ సమాసభూయిష్ఠమైనది. ఈలాటి గద్యరచన పద్యం కన్న కఠినమైంది. కనుకనే సంస్కృతంలో "గద్యం కవీనాం నికషంవదంతి" అన్నారు. ఈలాటి గద్యల సంప్రదాయం దక్షిణాత్యులది. దీని ప్రభావం క్రమంగా సంస్కృత సాహిత్యంపై ప్రసరించింది. గద్య పద్య మిశ్రితమైన కావ్యం చంపు. దీనిని కన్నడంలో చంబు, సంబు అన్నారు. చంపు అనగా కలయిక. చంబు అనేది ప్రాసస్థానంలో నూ ప్రయోగించబడింది. చంపు లక్షణం మొదట చెప్పినవాడు విద్యానాథుడు. గనుక ఇది దాక్షిణాత్య సంప్రదాయ మనక తప్పదు. వృత్తగంధి గద్యాలు నన్నయ భారతంలో పెక్కుకలవు" అని పెక్కు ఉదాహరణలిచ్చారు.

మొదట గద్యను, వచనాన్ని పర్యాయాలుగా వుపయోగించేవారనీ, క్రమంగా ఈ గద్య సరళమై దక్షిణాంధ్రదేశంలోనే నేటి వచన రచనకు పునాదులు పడ్డాయని వివరిస్తూ ఇలా అన్నారు: "దక్షిణాంధ్ర కవులే వచన కావ్యరచనకు మూలపురుషులు. క్రమంగా జనుల దృక్పథం మారింది. విదేశపాలకులు, భాషలసంబంధం ఏర్పడింది. ప్రజాసామాన్యానికి అర్థమయ్యే తీరున వచనం వుండాలనే దృష్టితో శ్రీ రావిపాటి గురుమూర్తిశాస్త్రిగారు సరళ గ్రాంథికంలో "పంచతంత్రి కథలు వ్రాశారు. బ్రానీ పండితుడు శిష్ట వ్యావహారికంలో పెక్కు కథలు, లేఖలు వ్రాయించారు. గ్రాంథిక వచన రచనకు మూలపురుషుడవదగిన చిన్నయ సూరిగారు పంచతంత్రాన్ని తెనిగించి ప్రాచీన సంప్రదాయాను సారంగా ముద్రించడానికి పూనుకున్నారు.

"తర్వాత శ్రీ వీరేశలింగంగారు అవతరించారు. తన లక్ష్యాలు ప్రజలకు మరింత సులువుగా తెలియడానికి వచనాన్ని సరళాతిసరళం చేశారు. విరివిగా రచనలు సాగించారు. కనుకనే వీరికి 'గద్యతిక్కన' అనే బిరుదు వచ్చింది. శ్రీ వీరేశలింగంగారు, శ్రీయుతులు వావిలాలవాసుదేవశాస్త్రి, వ్యాపతి సుబ్బారావుగారుకలిసి వచన రచనను ప్రోత్సహించడానికి బహుమతులు పెట్టారు. ఈ పోటీలో వెలువడిన మొదటి నవల 'ధర్మవతీ విలాసం' దీనిని ఖండవల్లి రామచంద్రం అనే యువకుడు రచించాడు"

"నేటికాలంలో ప్రాచీన మాత్రాగణ సంప్రదాయాన్ని పాటించి వ్రాసిన వచనంకీ త్రిశేషులు శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారి "ప్రాణనుగమ్మ" అని వివరిస్తూ ఉపన్యాసం విరమించారు.

శ్రీ కోదండ రామయ్యగారి వందన సమర్పణంతో సమావేశం సమాప్తమైంది.

పరీక్షాఫలితాల ప్రకటన

మదరాసు, అక్టో 29: 1952 అక్టోబరులో జరిగిన మదరాసు విశ్వవిద్యాలయంవారి బి. వి. ఎస్. సి. (ప్రిలిమినరీ) బి. వి. ఎస్. సి. ఇంటర్ మీడియట్ పార్టు I & II బి. వి. ఎస్. సి డిగ్రీ (ఫైనల్) పాతి నిబంధనలు, డి. ఎల్. ఒ. పరీక్షాఫలితములను 30 తేదీ గురువారం ప్రకటిస్తారు.

వచ్చే ఏడు మద్రాసుకు బియ్యం కేటాయింపు

2 లక్షల టన్నులుండవచ్చునని ఆహారమంత్రి ప్రకటన

మదరాసు, అక్టోబరు 28: ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మదరాసు ప్రభుత్వంవద్ద నిల్వవున్న 30 వేల టన్నుల గోధుమలను వాపసు తీసుకొని ఇతర ధాన్యములను సప్లయి చేయుటకు ఇండియా ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు.

మొదట్లో బొంబాయి రాష్ట్రమునుండి 10 వేల టన్నుల మైదా జొన్నలు హైదరాబాదునుండి 20 వేల టన్నుల జోవార్ రవాణా అవుతుందని మంత్రిగారు అన్నారు.

ఆర్థికమంత్రి ఇవ్వాళ ఉదయం బొంబాయినుండి తిరిగి వచ్చారు.

సంవత్సరాంతమునకు ఇండియా ప్రభుత్వంనుండి బియ్యం కోటా పూర్తిగా అందగలదనీ వచ్చేసంవత్సరమునకు కూడా దాదాపు 2 లక్షల టన్నులవరకు బియ్యం కేటాయింపు వచ్చునికూడా ఆర్థికమంత్రి అన్నారు.

కంట్రోళ్లరద్దు, ఆహార విధానమునుగురించి యూనియన్ ఆహార మంత్రి నవంబరు ప్రారంభింలో ప్రకటన చేయవచ్చునికూడా శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా

మద్రాసు, అక్టోబరు 27: వ్యాపార సందర్భమున ఇంగ్లండు వెళ్ళుచున్న టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మానేజరు శ్రీ యస్. కె. అయ్యర్‌గారికి తమ శుభాకాంక్షలు తెలుపుటకుగాను కంపెనీ ఉద్యోగులు అక్టోబరు 25 వ తేదీన మైలాపూరులోని 'వుడ్‌లాండ్స్'లో విందు చేసిరి. ఫలహారానంతరము శ్రీ యస్. సుబ్బయ్యగారు శ్రీ యస్. కె. అయ్యర్‌గారికి అభినందన పత్రమును బహూకరించిరి. శ్రీ యస్. కె. అయ్యర్ గారు సముచితముగ సమాధానమిచ్చుచూ తమ కంపెనీ స్థాపించిన దాది గత మూడేండ్లుగా తమతో సర్వవిధముల సహకరించి పని చేసిన ఉద్యోగులందరికినీ తమ కృతజ్ఞత తెల్పిరి. శ్రీ ఒ. యం. కృష్ణస్వామిగారి అభివందనములతో సమావేశము ముగిసెను.

పార్థసారథి, మెహరాజ్ అనేవాళ్లు గంధకం ఒక వందపీసెలదాకా వెంటపెట్టుకు తీసుకుపోతుంటే, పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఈ గంధకం ఖరీదు 700 రూపాయలు వుంటుందట.

సమితి ఆర్థికసంఘంలో యుగోస్లావియాకు స్థానం

న్యూయార్క్, అక్టోబరు 27 సమితి ఆర్థిక సంఘ సభ్యత్వానికి యుగోస్లావియా, జెకోస్లవేకియాల మధ్య జరిగిన పోటీ 18 సార్లు వోట్లు తీసుకున్న తరవాత ఈ వేళ తేలింది. యుగోస్లావియాకు రావలసిన కనీసపు 39 వోట్లకన్నా ఒకటి యెక్కువ వచ్చి ఎన్నిక అయింది.

ధర్మకర్తృత్వ సంఘ సభ్యత్వానికి ఎల్ పాల్వడార్, సిరియాలు ఎన్నిక అయినవి. ఈ సభ్యత్వాల కాలపరిమితి 3 సం॥లు.

కొత్త పన్నులకు యు. పి. ప్రజ